సాక్షి 24|7

విజయనగరం

బుధవారం 3-1-2018

మహిళా రక్షణపై

ప్రత్యేక దృష్టి

- కొత్త ఏఎస్పీ దీపిక
- బాధ్యతల స్వీకరణ




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ దీపిక

పార్వతీపురం:

మహిళా రక్షణపై ప్రత్యేక దృష్టి సారించి లా అండ్ ఆర్డర్‌ను అదుపులో ఉంచడానికి కష్టపడి పనిచేస్తానని పార్వతీపురం ఏఎస్పీ ఎం.దీపిక అన్నారు. మంగళవారం విధుల్లో చేరిన ఆమె ముందుగా డివిజన్ పరిధిలో ఉన్న పోలీసుశాఖ అధికారులతో మాట్లాడిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం డివిజన్ ప్రశాంతతకు మారు పేరని, ఇక్కడి ప్రజలు చాలా సౌమ్యులని తెలుసుకున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాలను అదుపుచేయడానికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లనున్నట్లు తెలియజేశారు. గతంలో ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నక్సల్స్ ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు కూడా తెలుసనీ, కాబట్టి నక్సల్స్ నియంత్రణపైనా దృష్టిసారిస్తానని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి పార్వతీపురం పట్టణంలో ప్రత్యేక ట్రాఫిక్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారనీ, ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు వస్తే నిర్భయంగా తమ దృష్టికి తీసుకువస్తే సహాయం చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. నేరాలను అదుపుచేయడానికి అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. 2014 గ్రేహౌన్స్ బ్యాచ్‌కు చెందిన తాను గ్రేహౌన్స్ కమాండర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై ఏఎస్పీగా పార్వతీపురం వచ్చినట్లు తెలియజేశారు. ఇటీవల పార్వతీపురంలో జరిగిన వ్యాపారి మురళీకృష్ణ హత్యకేసు విషయమై ఆమె వద్ద ప్రస్తావించగా తన దృష్టికి ఇంకా ఆ విషయం రాలేదని, ఇప్పుడే విధుల్లో చేరాను కాబట్టి అన్ని విషయాలు తెలుసుకొని ముందుకు సాగుతానని తెలిపారు.

కుదుటపడ్డా.... విడిచిపెట్టరే...

నివేదికలు మార్చేశారన్న అపవాదు మూటగట్టుకున్నారు. తప్పుడు నివేదికలు వస్తున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు... కానీ వారే సర్కారు ఆస్పత్రుల్లో రోగులకు ఇప్పటికీ వివిధ రకాల వైద్యపరీక్షలు చేస్తున్నారు. ఇప్పుడు కొత్త సమస్యలు వారితో పుట్టుకొస్తున్నాయి. గైనిక్ సమస్యతో ఆస్పత్రిలో చేరి శస్త్రచికిత్స చేయించుకున్నవారి బయాప్స్ తనిఖీకి పంపిస్తే వారాలు గడుస్తున్నా నివేదికలు అందివ్వలేకపోతున్నారు. రోగులు అలా ఆస్పత్రిలో మంచానికి అతుక్కుపోవాల్సి వస్తోంది.



కేంద్రాస్పత్రిలో ఉన్న ఎన్‌టీఆర్ వైద్య పరీక్షల విభాగం

- ఆరోగ్యశ్రీ రోగుల డిశ్చార్జ్‌లో జాప్యం
- బయాప్సీ నివేదికకోసం తప్పని నిరీక్షణ
- రెండు వారాలైనా రాని నివేదిక
- ఆస్పత్రిలో చేరాలంటేనే భయపడుతున్న రోగులు



శృంగవరపుకోట మండలం రేవళ్లపాలేనికి చెందిన ఈమెక పేరు మేడిశెట్టి జయమ్మ. గైనిక్ సంబంధిత సమస్యతో ఈమె గత ఏడాది డిసెంబర్ 14వ తేదీన జిల్లా కేంద్రాస్పత్రిలో చేరారు. గత నెల 20వ తేదీన ఆరోగ్యశ్రీ(ఎన్‌టీఆర్ వైద్యసేవ) పథకం ద్వారా ఈమెకు శస్త్రచికిత్స చేశారు. కానీ బయాప్స్ పరీక్షలకు సంబంధించిన నివేదిక రానందున ఈ రోజు వరకు ఈమెను డిశ్చార్జ్ చేయలేదు. 13 రోజులుగా ఈమె డిశ్చార్జ్‌కోసం ఎదురుచూస్తున్నారు.



గంట్యాడకు చెందిన ఈమె పేరు పద్మ. ఈమె కూడా గైనిక్ సంబంధిత వ్యాధితో గత డిసెంబర్ 18వ తేదీన కేంద్రాస్పత్రిలో చేరారు. డిసెంబర్ 22వ తేదీన ఈమెకు శస్త్రచికిత్స చేశారు. ఈమెకు సంబంధించిన బయాప్స్ నివేదిక రానందున 11 రోజులుగా ఈమెను డిశ్చార్జ్ చేయట్లేదు.

విజయనగరం ఫోర్ట్

ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నవారు కాస్తంత నయం కాగానే ఇంటికి చేరి నాణ్యమైన ఆహారం తీసుకోవాలని ఎవరైనా ఆరాటపడతారు. కానీ జిల్లా కేంద్రాస్పత్రిలో ఆరోగ్యశ్రీద్వారా శస్త్రచికిత్స చేయించుకున్నవారి పరిస్థితి మాత్రం దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందగా తయారైంది. శస్త్రచికిత్స జరిగినప్పటికీ డిశ్చార్జ్ చేయకపోవడం వల్ల రోగులు రోజుల

- మిగతా 2వపేజీలో ▶

ఘరానా మోసం!

- గర్భసంచి కొంటామంటూ మోసగించిన ముఠా
- ఒక్కొక్కరికీ రూ.8 లక్షలు ఇస్తామంటూ బేరం

7-లో



పార్వతీపురంలో ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు కొండపల్లి బాలకృష్ణ, మంత్రి రవికుమార్‌లపై మండిపడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

అంతా అనుకున్నట్టే అయింది. రేషన్‌కార్డులు... పింఛన్లు వచ్చేస్తాయేమోనని ఎదురు చూసిన లబ్ధిదారులకు నిరాశే మిగిలింది. సమస్యలు చెప్పకుందామంటే అవకాశమే ఇవ్వట్లేదు. ప్రసంగాలు వినమంటున్నారు... వినతులతోనే సరిపెడుతున్నారు. ఎవరైనా ముందుకొచ్చి వేదన వినిపిద్దామన్నా... పాలకపక్షనాయకులు అడ్డుకుంటున్నారు. ఇదీ తొలిరోజు జరిగిన జన్మభూమి తీరు తెన్ను.

తప్పని నిరాశ

- వినతుల స్వీకరణకే పరిమితమైన జన్మభూమి
- సమస్యల ప్రస్తావనకు లభించని అవకాశం
- అడుగుదామన్నా... అడ్డుతగులుతున్న పాలకపక్ష నేతలు
- జనం నుంచి ఆశించినస్థాయిలో రాని స్పందన
- పింఛన్లు, రేషన్‌కార్డుల పంపిణీ లేక అసంతృప్తి

2-లో

ముదురుతున్న జెడ్పీ వివాదం

● రహస్యంగా సమావేశమైన జెడ్పీటీసీలు..!

విజయనగరం ఫోర్ట్: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గతనెల 31వ తేదీన జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ, వయోవృద్ధుల సంక్షేమశాఖ డీడీపై గజపతినగరం ఎమ్మెల్యే కె.ఏ.నాయుడు, జెడ్పీటీసీలు అసభ్యకరంగా, దురుసుగా మాట్లాడిన విషయం చినికి చినికి గాలివానగా మారుతోంది. దీనిపై అదేరోజు రాత్రి జిల్లా అధికారులు సమావేశమై జిల్లా మంత్రి రంగారావుకు, జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్‌కు జేసీ- 2నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం ఫిర్యాదు చేశారు. దీనికి ప్రతిగా జెడ్పీటీసీలంతా మంగళవారం సాయంత్రం రహస్యంగా సమావేశమైనట్టు తెలుస్తోంది. అధికారుల ఫిర్యాదులు నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై వారు చర్చించినట్టు తెలిసింది. గతంలో ఎన్నడు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడీ సంఘటన అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది.

తప్పని నిరాశ

విజయనగరం గంటస్తంభం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం లక్ష్యానికి దూరంగా ప్రారంభమైంది. తొలిరోజు కార్యక్రమానికి ఆశించినంత స్పందన లేకపోగా ప్రజల నుంచి పెదవి విరుపు కనిపిస్తోంది. కార్యక్రమంలో ప్రజలు సమస్యలు ప్రస్తావించేందుకు అవకాశం ఇవ్వకపోగా, అధికార పార్టీ నాయకులు అడ్డు తగలడంతో వినతులు స్వీకరించేందుకే కార్యక్రమం పరిమితమైంది. మరోవైపు పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెప్పినా తొలిరోజు ఎక్కడా పంపిణీ చేయలేదు. ఇతర ఆస్తులు పంపిణీ ఊసేలేదు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం జన్మభూమి కార్యక్రమం జనవరి రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. ఇందులో భాగంగా తొలిరోజైన మంగళవారం ఐదు పురపాలక సంఘాలు, 34 మండలాల్లో జరిగింది. ఉదయం అన్నిచోట్లా గ్రామసభలు నిర్వహించారు. మండలస్థాయిలో అధికారులు రెండు బృందాలుగా విడిపోయి పలు గ్రామాలను సందర్శించారు. మున్సిపాల్టీల్లో కూడా అధికారులు బృందాలు పర్యటించాయి.

జనం హాజరు అంతంతే

తొలిరోజు జన్మభూమి కార్యక్రమానికి జన స్పందన అంతంతమాత్రంగానే ఉంది. పండగ వాతావరణంలో కార్యక్రమం జరగాలని ముఖ్యమంత్రి పదేపదే పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కానీ ఎక్కడా జనం భారీ స్థాయిలో రాలేదు. చాలా చోట్ల నామమాత్రంగానే హాజరయ్యారు. పార్వతీపురం మున్సిపాల్టీలో జరిగిన కార్యక్రమంలో సుమారు 50మంది మాత్రమే వచ్చారు. దత్తిరాజేరు మండలంలో నాలుగు గ్రామాల్లో కార్యక్రమం జరుగ్గా రెండు గ్రామాల్లో సుమారు 80మంది వరకు రాగా మిగతా రెండు గ్రామాల్లో 50మంది లోపే ఉన్నారు. విజయనగరం రూరల్ మండలం నారాయణపురంలో 100 మంది వరకు వచ్చారు. జిల్లాలో అన్ని చోట్లా దాదాపు ఇదే పరిస్థితి ఉంది.

నిలదీత... నిరసన... అసంతృప్తి

కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజాసమస్యలపై నిలదీశారు. కొన్ని చోట్ల పింఛన్లు రాలేదని పలువురు నిరసన వ్యక్తం చేశారు. పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయలేదని లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

● పార్వతీపురం పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో కార్యక్రమం జరగ్గా... స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు స్థానిక సమస్యలపై ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ వారికి అడ్డు తగలడంతో కాస్త కార్యక్రమం రసాభాసగా మారింది.

● విజయనగరం రూరల్ మండలం నారాయణపురంలో అర్హులైన ముగ్గురికి పింఛన్లు రాలేదని వైఎస్సార్‌సీపీ నాయకుడు మజ్జి సత్యం ప్రశ్నించగా తమకు నచ్చినవారికి ఇస్తామని అధికారపార్టీ నాయకులు చెప్పడంతో పేదలు ఆందోళన వ్యక్తం చేశారు.

● గజపతినగరం నియోజవర్గంలో జరిగిన కార్యక్రమంలో అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు తమ పార్టీకి ఓట్లు వేయలని కోరగా ఇది పార్టీ కార్యక్రమం కాదని, అధికారిక కార్యక్రమని ఎలా ఓట్లు అడుగుతారని స్థానికులు నిలదీశారు.

● విజయనగరం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత ప్రోటోకాల్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రగతి నివేదిక పుస్తకంపై కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత పేర్లు ప్రస్తావన లేకపోవడం, ఫొటోలు ముద్రించకపోవడం ఇందుకు కారణమైంది. ఇంతకీ తాము ఉన్నామనుకున్నారా? లేదా? అని మండిపడ్డారు.

● కురుపాం మండలం గరడలో గతంలో చెప్పిన సమస్యలు పరిష్కరించలేదని గిరిజన ఆశ్రమ పాఠశాల మూతపై అధికారులను ప్రశ్నించారు.

● జియ్యమ్మవలస మండలం కన్నపుదొర వలసలో గతంలో పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు ఇచ్చినా కాలేదని పలువురు నిలదీశారు.

● బొబ్బిలి పట్టణం 14వ వార్డులో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల కోసం ప్రతిసారి ప్రతిపాదనలు అడుగుతున్నారని, అయినా మంజూరు కాలేదని బొబ్బిలి పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ అచ్యుతవల్లి, ఇతరులు ప్రశ్నించారు.

● దత్తిరాజేరు మండలం విజయరాంపురం, షికారుగంజి, చింతలవలస, పి.లింగాలవలసలో జరిగిన గ్రామసభల్లో పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు నిరాశ చెందారు.

● సాలూరు పురపాలకసంఘంలో జరిగిన కార్యక్రమంలో చంద్రన్న బీమా 60 ఏళ్లు నిండిన వారిచేత కట్టించుకోవడం లేదని, పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయలేదని ప్రశ్నించారు.

● నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి గ్రామం ఇళ్లపై వైర్లు వేలాడుతున్నాయని, ప్రమాదాలు జరుగుతున్నాయని, సరి చేయాలని, హైస్కూల్ ప్రహరీ కూలిపోయిందని, నిర్మించాలని, పాఠశాలకు గ్రౌండ్ లేదని గత జన్మభూమిలో చెప్పినా పరిష్కారం కాలేదని, నగర పంచాయతీ అయినా 24గంటల విద్యుత్ సరఫరా లేదని సీపీఎం నాయకులు కిల్లంపల్లి రామారావు, సీపీఐ నేత సన్యాసిరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. రూరల్ మండలం గరికిపేటలో భూములు ఆన్‌లైన్‌లో సరిగ్గా లేవని వైఎస్సార్ సీపీ నాయకులు గిట్టమాని రాజబాబు నిలదీశారు.

స్పృహ తప్పి పడిపోయిన గర్భిణి


గౌరికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

సాలూరురూరల్(పాచిపెంట): పాచిపెంట మండలంలోని పి.కోనవలస గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఓ గిరిజన గర్భిణి స్పృహ తప్పి పడిపోయింది. కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు నిర్వహిస్తామని చెప్పడంతో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పనసలపాడు గ్రామానికి చెందిన ఏడునెలల గర్భిణి మాదాల గౌరి కాలినడకన వచ్చింది. అయితే ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన కార్యక్రమం మూడు గంటలు ఆలస్యమైనా ప్రారంభం కాకపోవడంతో ఎండ తాపానికి గౌరి స్పృహ తప్పిపోయింది. గుర్తించిన స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ఆమెను నీడలోకి తీసుకెళ్లి సపర్యలు చేశారు. అనంతరం పాచిపెంట పీహెచ్‌సీ వైద్యులు ఆమెకు చికిత్స అందించారు.

బతికే ఉన్నానయ్యా...

సాలూరు రూరల్(పాచిపెంట): పాచిపెంట మండలంలోని పి.కోనవలస గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఓ విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గూణాపు త్రినాథరావు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన పేరును రేషన్‌కార్డునుంచి తొలగించేశారని చెప్పారు. తన భార్య, పిల్లల పేర్లుండి తనది లేకపోవడమేంటని ప్రశ్నించారు. తీరా రేషన్‌కార్డుకోసం దరఖాస్తు చేసుకుంటే తాను చనిపోయినట్లు ఆన్‌లైన్‌లో వస్తోందని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారని వాపోయారు. బతికుండగానే రేషన్‌కార్డులో తన పేరు తొలగించి రికార్డుల్లో తనను చంపేశారని వాపోయారు. తనకు ఇటీవల ఆపరేషన్ అయితే రేషన్‌కార్డు లేకపోవడంవల్ల ఆరోగ్యశ్రీ వర్తించలేదని బాధతో తెలిపాడు. తనకు ఎంతోకొంత ఆర్థిక స్థోమత ఉండడంతో ఆపరేషన్ చేయించుకోగలిగానని, అదే పేదలైతే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దీనిపై వెలుగు ఏపీడీ సావిత్రి మాట్లాడుతూ సమస్యను రెండ్రోజుల్లో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.


సొంత డబ్బుతో ఆపరేషన్ చేయించుకున్నానని చూపుతున్న గూణాపు త్రినాథరావు

కుదుటపడ్డా.... విడిచిపెట్టరే...

▶ మొదటి పేజీ తరువాయి

తరబడి ఆస్పత్రుల్లో మగ్గిపోవాల్సి వస్తోంది. కేంద్రాస్పత్రిలో శస్త్ర చికిత్స కోసం చేరితే దాదాపు నెల రోజులు ఉండాల్సి వస్తుందన్న భయంతో ఇక్కడ శస్త్రచికిత్సలు చేసుకోవడానికి ఎవరూ పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు.

బయాప్సీ నివేదికలు రాకనే...

ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా శస్త్రచికిత్స చేసుకున్న వారికి ఆపరేషన్ అనంతరం బయాప్సీ తీసి ఆస్పత్రిలో మెడాల్ సంస్థ నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ వైద్య పరీక్షల విభాగానికి పంపిస్తారు. అక్కడి నుంచి రిపోర్టు వచ్చిన తర్వాత మాత్రమే డిశ్చార్జ్ చేస్తారు. శస్త్రచికిత్స చేసిన రోగికి కచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం, కేన్సర్ ఏమైనా ఉందా అన్నది బయాప్సీ పరీక్ష రహస్యం. దాని నివేదిక వచ్చిన తర్వాతనే డిశ్చార్జ్ చేస్తారు. కానీ ఎన్‌టీఆర్ వైద్య పరీక్షల విభాగానికి పంపించిన బయాప్సీ రిపోర్టులు వారం రోజుల్లోనే ఇచ్చేయాలి. కానీ రెండు వారాలయినా రాకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. నివేదికల కోసం రోగులు నిత్యం ఎన్‌టీఆర్ వైద్య సేవ విభాగం చుట్టూ తిరగాల్సి వస్తోంది. కనీసం ఎప్పుడు వస్తాయో కూడా కచ్చితంగా సిబ్బంది చెప్పడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కొరవడుతున్న పర్యవేక్షణ

ఆస్పత్రిలో రోగులు ఎప్పుడు చేరుతున్నారు. వారికి సకాలంలో చికిత్స అందుతోందా లేదా, డిశ్చార్జ్‌లు సకాలంలో చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని అధికారులు పర్యవేక్షించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా రోగులు ఇబ్బంది పడాల్సివస్తోంది.

సమస్య పరిష్కరిస్తాం

వైద్య మిత్ర ద్వారా బయాప్సీ రిపోర్టు ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. సూపరింటెండెంట్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాను.

– కుప్పిలి అజయ్ సాయిరాం, ఎన్‌టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్

నివేదికకు ఆదేశం

సాక్షి, అమరావతి: విజయనగరం జిల్లా పార్వతీపురం సురేష్ స్కూల్లో న్యూ ఇయర్ వేడుకల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై తక్షణమే నివేదిక పంపాలని డిప్యూటీ డీఈఓ సత్యనారాయణను పాఠశాల విద్యాశాఖ ఇన్‌చార్జి కమిషనర్ జి.శ్రీనివాస్ ఆదేశించారు. పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన లైటింగ్‌తో విద్యార్థులు నేత్ర సంబంధ సమస్యతో చూపు తగ్గడల అయ్యింది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగగా పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ సమయంలో పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈఓ సత్యనారాయణ యాజమాన్యానికి వత్తాసు పలికేలా వ్యవహరిస్తూ మీడియాను ఎందుకు రానిచ్చారని మండిపడ్డారు. మీడియాను బయటకు పంపేయాలని స్కూల్ యాజమాన్యానికి సలహా ఇచ్చి బయటకు పంపించారు. దీనిపై ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తలతో పాఠశాల విద్యాశాఖ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాస్ డిప్యూటీ డీఈఓను వివరణ అడిగారు. విద్యార్థుల పరిస్థితిపై ఆరా తీయడంతో పాటు అందుకు కారణాలపై తక్షణమే నివేదిక పంపాలని ఆదేశించారు. మీడియాపట్ల వ్యవహరించిన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఇకపై సరిగా నడుచుకోవాలని డిప్యూటీ డీఈఓకు సూచించారు.

దురుసుతనం సరికాదు

● రాష్ట్ర రెవెన్యూ సంఘం సహాధ్యక్షుడు పెడాడ


పెడాడ జనార్దనరావు

విజయనగరం గంటస్తంభం: అధికారులపై జెడ్పీ సర్వసభ్యసమావేశంలో అధికార పార్టీ నేతలు దురుసుగా మాట్లాడటం సరికాదని రాష్ట్ర రెవెన్యూ సంఘం సహ అధ్యక్షుడు, ఏపీ జేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షుడు పెడాడ జనార్దనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులపై ప్రతిపక్ష నాయకులే హుందాగా వ్యవహరిస్తుంటే అధికార పక్ష నాయకులు నువ్వు అని ఏకవచనంతో మాట్లాడడం బాధాకరమన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల ఉద్యోగుల మనోభావాలు, ఆత్మవిశ్వాసం దెబ్బతింటాయని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఇది ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని ఈ విషయాన్ని నేతలు గుర్తించాలన్నారు. జిల్లా అధికారుల సంఘం ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకున్నా జిల్లా రెవెన్యూ సంఘం జేఏసీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిల్లరు రామునాయుడు

అధికారుల తీరుతో...
ఆత్మహత్యా యత్నం

ఆయనో రైస్ మిల్లరు...మిల్లులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో గతేడాది కస్టమ్ మిల్లింగుకు ధాన్యం ఇవ్వలేదు. దీంతో మిల్లరు హైకోర్టును ఆశ్రయించాడు. అక్కడ ఆయనకు అనుకూలంగానే తీర్పు వెలువడింది. కానీ జిల్లా అధికారులు తమ నిబంధనల మేరకు మిల్లింగుకు అనుమతివ్వలేమని తేల్చి చెప్పేశారు. సరేనని మిన్నకున్నాడు. అదే కేసు విషయంలో ఈ ఏడాది కూడా అధికారులు ధాన్యం కస్టమ్ మిల్లింగుకు ఇవ్వకుండా నిలిపేశారు. చేసేది లేక వారం పది రోజులుగా అధికారుల చుట్టూ తిరిగాడు. ఈ ఏడాదైనా తనకు కస్టమ్ మిల్లింగుకు ధాన్యం ఇవ్వాలని అభ్యర్థించాడు. ఇప్పుడు కూడా నిబంధనలు అనుమతించవని అధికారులు తిప్పుతూ వచ్చారు. చివరకు చేసేది లేక ఆ మిల్లరు తాను ఆర్థికంగా చితికిపోయానని...ఇక బతకలేనని కలెక్టరేట్‌లోనే ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగేందుకు యత్నించడంతో అక్కడ ఉన్న వారు పురుగుల మందు డబ్బాను తుల్లగొట్టారు. కానీ కొంత మందు నోటిలోకి వెళ్లి అపస్మారక స్థితిలోకి జారుకున్నట్టే కనిపించాడు. ఆసుపత్రికి తరలించారు.

విజయనగరం గంటస్తంభం: అధికారుల తీరుతో విసిగి ఒక మిల్లరు మంగళవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కలెక్టరేట్‌లోనే పురుగుల మందు సేవించాడు. అపస్మారక స్థితిలోకి జారుకుండడంతో సిబ్బంది అక్కడ నుంచి ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్తే...గజపతినగరం మండలం జిన్నాం గ్రామానికి చెందిన కొప్పల రామునాయుడు రైస్ మిల్లుపై అధికారులు అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్నారన్న అభియోగంపై గతంలో కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన సంయుక్త కలెక్టరు గతేడాది తీర్పు వెలువరించారు. అక్రమ రవాణా రుజువైనందున మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టి గతేడాది ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం ఆయనకు ఇవ్వలేదు. కస్టమ్ మిల్లింగుకు ధాన్యం ఇవ్వకపోవడంతో సదరు మిలరు హైకోర్టును ఆశ్రయించారు. స్పందించిన న్యాయస్థానం మిల్లును బ్లాక్ లిస్టులో నిబంధనల ప్రకారం పెట్టకూడదని, వెంటనే ఆయనకు సీఎంఆర్ ఇవ్వాలని ఆదేశించింది. అయినా అధికారులు గతేడాది ధాన్యం ఇవ్వలేదు.

ఈ ఏడాది కూడా..

ఈ ఏడాదైనా కస్టమ్ మిల్లింగ్‌కు ధాన్యం ఇస్తారని ఆశించిన మిల్లరుకు నిరాశ మిగిలింది. ఈ ఏడాది కూడా ధాన్యం ఇచ్చేందుకు ట్యాగింగ్ చేయకపోవడంతో మళ్లీ మిల్లరు రామునాయుడు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు గతేడాది మాదిరిగా మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టకూడదంటూ డిసెంబరు 19న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ విషయాన్ని 22న అధికారులకు తెలియజేసిన మిల్లరు తనకు ధాన్యం ఇవ్వాలని కోరారు. అయినా అధికారులు ఇవ్వకుండా పదే పదే తిప్పుతున్నారు. దీనిపై గత శనివారం డీఎస్వో శ్రీలతను కలిసిన మిల్లరు తన వేదన చెప్పుకున్నారు. అయినా కనకరించలేదు. జేసీ ఇవ్వొద్దని ఆదేశించారని, ధాన్యం ఇవ్వమని తెగేసి చెప్పారు. మళ్లీ మంగళవారం వచ్చి డీఎస్వోను కేఆర్సీ కార్యాలయంలో కలిసి కస్టమ్ మిల్లింగుకు ధాన్యం ఇవ్వకుంటే తాను నష్టపోతానని చెప్పారు. జేసీ ఆదేశాలు మేరకు ఇవ్వమని చెప్పడంతో ఇంకా తాను బతకలేనని, బతికినా సుఖం లేదంటూ పురుగులు మందు డబ్బా తీసి మూత తీసి తాగేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్న సిబ్బంది డబ్బాను తుల్లగొట్టారు. అయినా కొద్దిపాటి మందు నోటిలోకి వెళ్లడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లేటట్లు కనిపించారు. వెంటనే అధికారులు పక్కనే ఉన్న 108 సిబ్బందికి చెప్పి వాహనంలో ఎక్కించే ప్రయత్నం చేశారు. తాను బతకనని, చనిపోతానంటూ ఆసుపత్రికి వెళ్లేందుకు మొండికేసినా బలవంతంగా తరలించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చేర్చడంతో వైద్యం అందించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు.

కలెక్టరుకు ఫైల్..

ఈ విషయంపై డీఎస్వో ఆర్.శ్రీలత వేరే విధంగా స్పందించారు. గతంలో ఆయన మిల్లును బ్లాక్‌లిస్టులో జేసీ పెట్టారన్నారు. దీనిపై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినా రూల్ 18 ప్రకారం బ్లాక్ లిస్టులో పెట్టకూడదని ఇచ్చింది. కానీ ఆ నిబంధన బ్లాక్ లిస్టులో పెట్టవచ్చునని ఉందన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది అభిప్రాయం కోరామని, అయినా అంతవరకు ఆగకుండా కలెక్టరుకు ఫైల్ పెట్టామన్నారు. ఈ విషయం చెప్పినా పురుగులు మందు సేవించే ప్రయత్నం చేశారన్నారు.

లారీ ఢీకొని...



కొటారుబిల్లిలో లారీపై పడిన విద్యుత్ స్తంభం

గంట్యాడ: విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొన్న ఘటనలో 11 కేవీ లైన్ స్తంభం విరిగి అదే లారీపై పడింది. ఈ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే...మంగళవారం ఉదయం కొటారుబిల్లి కీర్తన రైస్‌మిల్లు సమీపంలో ఎస్.కోట విజయనగరం ప్రధాన రహదారిపై ధాన్యం లోడుతో వచ్చిన లారీ మిల్లులోకి వెళ్లే క్రమంలో వెనక్కి తిప్పుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభానికి ఢీకొంది. దీంతో స్తంభం విరిగి లారీపై పడింది. ఆ సమయంలో లారీపై టార్పాన్లు ఉండడం, వెంటనే గుర్తించిన డ్రైవర్, క్లీనర్లు కిందకు గెంతేసి ప్రాణాలు కాపాడుకున్నారు. గంట్యాడ పోలీసులు సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సంఘటనతో గంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

పలువురు సీఐలకు బదిలీ

విజయనగరం టౌన్: పట్టణంలో పలు విభాగాల్లో పని చేస్తున్న సీఐలకు బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న బివి.జగన్నాథరాజు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు, జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో చేస్తున్న జి.రఘుశ్రీనివాస్‌ను డీసీఆర్‌బీకి, డీసీఆర్‌బీలో పనిచేస్తున్న జి.రామకృష్ణను జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు వీరందరూ మంగళవారం విధుల్లో చేరారు.

భార్యపై భర్త హత్యాయత్నం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుభద్ర

పార్వతీపురం టౌన్: భార్యపై భర్త హత్యాయత్నం చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఏరియా ఆస్పత్రి అవుట్ పోస్టు హెచ్‌సీ నిమ్మకాయల భాస్కరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం పట్టణం జగన్నాథపురానికి చెందిన పరిమిక భీమరాజు, సుభద్రల మధ్య కొంతకాలంగా చిన్నచిన్న తగాదాలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధముందని భార్య ప్రశ్నించడంతో సోమవారం రాత్రి వివాదం నెలకొంది. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న పెట్రోలును సుభద్రపై పోసి సమీపంలో ఉన్న పోయ్యిపై భీమరాజు తోసేశాడు. దీంతో ఆమెకు నిప్పంటుకుని తీవ్ర గాయాల పాలైంది. వెంటనే స్థానికులు ఆమెను ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు విచారణ జరిపిస్తున్నారు.

విద్యుత్ తీగలు తాకి గడ్డివాము దగ్ధం



ట్రాక్టర్‌లో గడ్డివాము కాలిపోతున్న దృశ్యం

మెరకముడిదాం: మండలంలోని సోయ లింగాపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, డీసీఎంఎస్ చైర్మన్ ఎస్.వి.రమణరాజుకు చెందిన ట్రాక్టర్‌లో తీసుకువస్తున్న వరిగడ్డికి విద్యుత్ తీగలు తగలడంతో కాలిపోయింది. వివరాల్లోకి వెళ్తే... రమణరాజుకు చెందిన పొలంలో నుంచి గడ్డిని ట్రాక్టర్‌లో కల్లానికి తీసుకువస్తుండగా విద్యుత్ తీగలు గడ్డికి తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గడ్డి మొత్తం కాలిపోయింది. గ్రామస్తులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఇంతలో అటుగా మరో ట్రాక్టర్ వాటర్ ట్యాంకుతో రావడంతో మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. గడ్డి మొత్తం కాలి బూడిదైంది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ–తలారి రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయాల పాలయ్యారు. దీనికి సంబంధించి ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు...మండలంలోని మార్లాపల్లి గ్రామానికి చెందిన జాజిమొగ్గల రమణ, సాయి ఒక కార్యక్రమం నిమిత్తం తలారి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తలారి చెరువు సమీపంలో మలుపు వద్దకు వచ్చే సరికి ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయారు. ప్రమాదంలో రమణ, సాయి గాయాలు పాలయ్యారు. వీరిని స్థానికులు ఎల్.కోట పీహెచ్‌సీకి చికిత్స నిమిత్తం తరలించారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు

పకీరుకిట్టాలిలో హత్య

- ప్రాణం తీసిన వివాదం
- విడిపించేందుకు వెళ్లి ప్రాణం తీసిన వ్యక్తి

కుటుంబ సభ్యుల మధ్య నెలకొన్న వివాదాన్ని చల్లార్చేందుకు వెళ్లిన పక్కింటి వ్యక్తి ఆవేశంలో గునపాంతో తలపై మోదడంతో వివాదం సృష్టించిన వ్యక్తి మృతి చెందాడు. దీంతో పకీరుకిట్టాలిలో విషాదం నెలకొంది. మరోవైపు ఉద్దేశపూర్వకంగానే హత్య చేశాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించడం కొసమెరుపు.

గుర్ల: కుటుంబ సభ్యుల మధ్య తగాదాను చల్లార్చడానికి వెళ్లి ఆవేశంతో ఆ వ్యక్తే ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటన గుర్ల మండలం పకీరుకిట్టాలిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల్లోకి వెళ్తే...సబుకు ఈశ్వరరావు అలియాస్ రామారావు సోమవారం ఉదయం మద్యం సేవించి భార్య సింహచలం, తల్లి చిన్నమ్మలతో తగాదా పడుతూనే అక్క నీలాద్రి గౌరి ఇంటిని ఖాళీ చేసి తనకు ఇచ్చేయాలని వివాదం సృష్టించాడు. పక్క ఇంట్లోనే ఉన్న సబుకు శ్రీను ఇంటికి రాగానే ఈ వివాదాన్ని గుర్తించి వెళ్లి వారిని విడిపించే ప్రయత్నం చేశాడు. అప్పటికే ఈశ్వరరావు గునపాంతో నీలాద్రి గౌరి ఇంటిపై దాడి చేసి తలుపులను పగులగొట్టాడు. ఇంటి ఆవరణలో ఉన్న జామి చెట్టును నరికేశాడు. ఇంటి బయట ఉన్న సామగ్రిని కూడా ధ్వంసం చేశాడు. ఈ తతంగం జరుగుతుండగా వివాదాన్ని సర్దుబాటు చేసేందుకు వెళ్లిన సబుకు శ్రీను ఆవేశంతో ఈశ్వరరావును గునపాం తీసుకొని తలపై మోదడంతో బలమైన గాయాలయ్యాయి. స్థానికులు ఈశ్వరరావును ఆటోపై చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య సింహాచలం, పిల్లలు రామకృష్ణ, రాంబాబు, పైడి తల్లి ఉన్నారు. ఇదిలా ఉండగా వీరి మధ్య పాతకక్షలు ఉన్నాయని పథకం ప్రకారమే ఈశ్వరరావును హత్య చేసి ఉంటాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలానికి డీఎస్పీ ఏవీ రమణ, సీఐ డి.లక్ష్మణరావు మంగళవారం వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి సీహెచ్‌సీకి తరలించారు. నిందితుడు శ్రీను పరారీలో ఉన్నటు గుర్ల ఎస్ఐ సంభాన రవి చెప్పారు.



ఈశ్వరరావు మృతదేహం

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు

కలెక్టర్ వివేక్ యాదవ్	9490194666
కలెక్టర్ క్యాంపు కార్యాలయం	08922-276177
జేసీ శ్రీకేశ్ బి లట్కర్	9491012011
ఆర్డీఓ వెంకటమురళి, విజయనగరం	9491012021
ఆర్డీఓ సుదర్శన దొర, పార్వతీపురం	9491012022
వ్యవసాయశాఖ జెడీ జేవిఎస్ఎస్ఎన్ లీలావతి	9505518020
మార్కెటింగ్ ఏడీ శ్రీనివాసరావు	9501172818
బీసీ సంక్షేమాధికారి, ఖుష్బూ కొఠారి	9887011110
డీఈఓ నాగమణి	9849909102
ఆర్వీఎం పీఓ లక్ష్మణరావు:	9666663454
ఆర్టీసీ పీఓ ఎం సన్యాశి రావు:	9959225617
లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ గురవయ్య:	9573959061
ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ ఎం.రాజు	9849905957
బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్‌వి నాగరాణి:	9849906005
డీసీసీబీ సీఈఓ కే జనార్థన	9989773059
సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్, ఆర్.ఎస్.రామచంద్రమూర్తి	7702003551
జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్.శ్రీలత(ఇన్‌చార్జి)	8008301530
మీసేవ జిల్లా మేనేజర్ పి శ్రావణ్‌కుమార్	9985155143
ఐసీడీఎస్ పీడీ,ఏఈ రాబర్ట్స్	9440814584
కెఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ శ్రీలత	8008104626
టూరిజం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌డి అనిత:	9000782783
పశు సంవర్థక శాఖ జేడీవై. సింహాచలం	9989932802
ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏ ధర్మారావు	7989272514

వైద్యాధికారుల ఫోన్ నంబర్లు

సి.పద్మజ, డీఎంహెచ్‌ఓ	9948051199
జె. రవికుమార్ డీటీసీఓ	9848104060
జె. రవికుమార్, డీఎల్ఓ	9848104060
ఎం.కిషోర్‌కుమార్ , డీఐఓ	9849412258
ఉషశ్రీ, డీసీహెచ్ఎస్ :	8008553380
కె.సీతారామరాజు, కేంద్రాస్పత్రి సూపరింటెండెంట్	8008553390
బి.సుబ్రమణ్యం, ఆర్‌బీఎస్‌కె కో ఆర్డినేటర్	8790995121
బి.వి.రవిచంద్ర, ఘోషాస్పత్రి సూపరింటెండెంట్	8008553404
కె. సాయిరాం, ఎన్‌టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్	8333814021
గౌరీ శంకర్ , కేంద్రాసుపత్రి ఆర్ఎంఓ :	8008553384
మల్లి కార్జున రావు ఘోషాస్పత్రి ఆర్ఎంఓ	9440126390
బి.సత్యశ్రీనివాస్,రక్తనిధి కేంద్రం వైద్యులు	9440070099
ఎం. త్రినాథ్,రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి	9177286188

అంబులెన్సులు ...

కేంద్రాస్పత్రి అంబులెన్సు	08922- 272124
ఘోషాస్పత్రి అంబులెన్సు	8008553401

పోలీసు అధికారుల సమాచారం

జిల్లా ఎస్పీ జి. పాలరాజు	9121109400
జిల్లా అదనపు ఎస్పీ ఎవి.రమణ	9121109401
దీపిక ఏఎస్పీ (పార్వతీపురం)	9121109405
విజయనగరం డిఎస్పీ ఎవి.రమణ	9121109403
బొబ్బిలి డిఎస్పీ పి.సౌమ్యలత	9121109404
ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.రాజేశ్వరరావు	9121109406
ఉమెన్ పిఎస్ డిఎస్పీ కె.కుమారస్వామి	9121109407
సిసిఎస్ డిఎస్పీ ఎఎస్.చక్రవర్తి	9121109408
ఎస్సీ,ఎస్టీసెల్ 1 డిఎస్పీ టి.త్రినాథ్	9121109409
ఎస్సీ,ఎస్టీసెల్ 2 డిఎస్పీ డి.గురుమూర్తి	9121109410
ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు	9121109411
వన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్	9121109419
టూటౌన్‌సిఐ రఘు శ్రీనివాస్	9121109420
రూరల్ సిఐ దాసరి లక్ష్మణరావు	9121109427
భోగాపురం సిఐ ఇ. నరసింహారావు	9121109428
కొత్తవలస సిఐ బి.లలిత	9121109421
ఎస్‌కోట సిఐ బి.రమణమూర్తి	9121109429
చీపురుపల్లి సిఐ సిహెచ్.శ్యామలరావు	9121109432
గజపతినగరం సిఐ ఎవి.లీలారావు	9121109431
సాలూరు సిఐ సంజీవరావు	9121109433
పార్వతీపురం సిఐ రాంబాబు	9121109434
బొబ్బిలి టౌన్ సిఐ వై.రవి	9121109422
బొబ్బిలి రూరల్ సిఐ ఎస్.గోవిందరావు	9121109430
ఎల్విన్ పేట సిఐ డి.రాము	9121109435
స్పెషల్ బ్రాంచ్ సిఐ బివిజె.రాజు	9121109416
కంట్రోల్‌రూమ్ సిఐ సుభద్రమ్మ	9121109423
డిటిసి సిఐ ఆర్.సత్యనారాయణ రెడ్డి	9121109426
కొఠియా సిఐ వాసుదేవ్	9121109436
డిసిఆర్‌బి సిఐ రామకృష్ణ	9121109418

బాలల హక్కులు ఉల్లంఘిస్తే చర్యలు

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి

పార్వతీపురం: బాలల హక్కులను ఉల్లంఘిస్తే ఎలాంటివారైనా ఉపేక్షించేది లేదని, అందుకు బాధ్యులైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి అన్నారు. విజయనగరం జిల్లా పార్వతీపురానికి మంగళవారం వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం బాలల చట్టాలను కఠినతరం చేసిందని, వాటిని ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎక్కడైనా బాలలకు, విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నట్‌లెతై బాలల కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్భయంగా జరుగుతున్న అన్యాయాలను కమిషన్ ముందు తెలపవచ్చునన్నారు. మహిళలను వేధిస్తున్న, ఉద్యోగాలు చేస్తున్న చోట ఇబ్బంది పెట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. నిర్బంధ విద్యపేరుతో చాలా పాఠశాలలు వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి చోట పరిశీలన జరిపి నివేదికను రాష్ట్రప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం పరిధిని దాటి చాలా పాఠశాలలు, అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు గుర్తించామనీ, అటువంటి యాజమాన్యాలకు నోటీసులు ఇస్తామని తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
27.0°	17.5°

నేడు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం వెలుగు తక్కువగా, పగలు అనుకూలంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 28డి. కనిష్టం: 18డి.

రేపు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం తాజాగా, మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలం గా ఉండవచ్చు. గరిష్టం 28 డి. కనిష్టం:18డి.

శుక్రవారం: సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం ప్రకాశవంతంగా ఉండవచ్చు. ఉదయం హాయిగా, మధ్యాహ్నం అనుకూలంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 29 డి. కనిష్టం:19డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 98	రూ. 166	రూ. 176

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	380–00
విజయనగరం	384–00
శ్రీకాకుళం	384–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	30,220
బంగారం (22సి. 10గ్రా)	28,100
వెండి కిలో	39,900

మీకోసం....

నేటి నుంచి ఏయూలో క్రికెట్ సంబరం

విశాఖ స్పోర్ట్స్: పాతికేళ్ల విరామం అనంతరం ఆంధ్ర విశ్వ కళాపరిషత్ దక్షిణ మండలంలోని అంతర్ వర్సిటీల మెన్ క్రికెట్ పోటీలకు ఆతిథ్యమిస్తోంది. బుధవారం నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు జరగనుండగా.. సౌత్‌జోన్‌లోని 98 జట్లు నాలుగు పూల్స్‌లో తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఫైనల్స్‌కు చేరిన రెండు జట్లకు ఆల్ ఇండియా అంతర్ వర్సిటీ మెన్ క్రికెట్ చాంపియన్‌షిప్ లో పాల్గొనేందుకు అర్హత కల్పించనున్నారు. సౌత్‌జోన్ విజేతగా నిలిచిన జట్టు బీసీసీఐ నిర్వహించే ఆల్ ఇండియా విజ్జీ ట్రోఫీలో ఆడేందుకు అర్హత సాధిస్తుంది. పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

10న పిఎఫ్ అదాలత్

విజయనగరం టౌన్: భవిష్య నిధి అదాలత్ పేరిట ఈ నెల 10న స్థానిక మయూరి జంక్షన్ వద్ద ఉన్న పీఎఫ్ కార్యాలయంలో అదాలత్ నిర్వహిస్తున్నట్లు పీఎఫ్ సహాయ కమిషనర్ ఎస్.నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి నిర్వహించే అదాలత్‌లో లబ్ధిదారులు తమ పిర్యాదులు, సమస్యలు విన్నవించుకోవచ్చన్నారు. వివరాలకు 08922–227512 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	5 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర


జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గీత

సర్వత్రా అసంతృప్తి!

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి- మనఊరు కార్యక్రమం మున్సిపాలిటీలో దరఖాస్తు దారుల ఆవేదన మధ్య మంగళవారం అసంతృప్తిగా ప్రారంభమైంది. భూగర్భ జలవనరుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగరావు 21వ వార్డు జన్మభూమి సభకు హాజరయ్యారు. అధికారులు కేవలం సీఎం చంద్ర బాబు సందేశం వినిపించి ప్రతిజ్ఞ చేయించడానికే 45 నిమిషాలు కేటాయించడంతో ప్రజలు విసిగిపో యారు. అనంతరం ఎప్పటిలాగే నాయకుల ఊకదంపుడు ప్రసంగాలు కొనసాగాయి. చివరిగా సంక్షేమ పథకాల మంజూరు అంశానికి పట్టుమని పది నిమిషాలు కూడా సమయం కేటాయించలేదు. నాయకులు, అధికారుల తీరుపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రోటోకాల్ ఉల్లంఘించారంటూ ఎమ్మెల్యే మీసాల గీత సైతం అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

- 'జన్మభూమి-మన ఊరు' సభల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై కమిషనర్‌ను నిలదీసిన ఎమ్మెల్యే గీత
- బుక్‌లెట్‌లో కేంద్రమంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పేర్లు లేని వైనం
- సంక్షేమ పథకాలు అందలేదంటూ దరఖాస్తుదారుల ఆవేదన
- మంత్రి రాక ఆలస్యంతో విద్యార్థుల అవస్థలు

విజయనగరం మున్సిపాలిటీ: మొదటి రోజు జన్మభూమి కార్యక్రమం ప్రజలతో పాటు నాయకులనూ నిరాశ పరచింది. ప్రగతి నివేదికలో తనపేరుతో పాటు కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు పేరును, ఎమ్మెల్సీల పేర్లను ప్రస్తావించకపోవటంపై ఎమ్మెల్యే మీసాల గీత మున్సిపల్ కమిషనర్ రవీంద్రను నిలదీశారు. 'నేను నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న విషయం గుర్తుందా లేదా?' అంటూ మండిపడ్డారు.

అందని సంక్షేమ పథకాలు

ఐదో విడత జన్మభూమి సభలో సంక్షేమ పథకాలు అందడంలేదంటూ అర్హులు కన్నీటి పర్యాంతమ య్యారు. 21వ వార్డు వసంతవిహార్‌కు చెందిన టి లక్ష్మి (71) వృద్ధాప్య పింఛన్ కోసం గత రెండు విడతల్లో దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయలేదని, పేరు తప్పుగా నమోదు చేయడం వల్లే పింఛన్ రావడంలేదంటూ కౌన్సిలర్ చెప్పుకొస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మున్సిపాలిటీలో ఐదేళ్ల క్రితం వీలీనమైన ఈ ప్రాంతంలో తాగునీటికి బోర్లుపైనే ఆధారపడాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సాగుభూములకు ఎగువనున్న పెద్ద చెరువు నుంచి నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరుతున్నా పట్టించుకోవటం లేదంటూ రైతులు మంత్రికి ఫిర్యాదు చేశారు.

గంటల తరబడి నిరీక్షణ

జన్మభూమి కార్యక్రమం సకాలంలో ప్రారంభం కాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధుల రాక ఆలస్యంగా రావడంతో విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడ్డారు. ఓ గర్భిణి ముఖ్యమంత్రి సందేశం, ప్రతిజ్ఞ అనంతరం సొమ్మసిల్లి పడిపోవడంతో కొంచేపు గందరగోళం నెలకొంది. అక్కడే ఉన్న వైద్యులు ఆమెకు వైద్యసేవలు అందించారు. మంత్రి వస్తున్నారన్న సమాచారంతో ఆర్భాటాలకు పోయిన స్థానిక నాయకులు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారు. వాస్తవానికి 10.30 గంటలకు మంత్రి హాజరు కావాల్సి ఉండగా 11.25 గంటలకు వచ్చారు. అంతవరకూ విద్యార్థులను వేదిక వద్ద ఎండలో నిలబెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.


పింఛన్ మంజూరు చేయడంలేదంటూ విలపిస్తున్న వృద్ధురాలు లక్ష్మి

'జంక్ ఫుడ్ తినకూడదు'


సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌బీఎస్‌కే కౌన్సిలర్ కొండమ్మ

విజయనగరం ఫోర్ట్: పానీపూరీ, చాట్, నూడీల్స్ వంటి జంక్ ఫుడ్ తినకూడదని ఆర్‌బీఎస్‌కే కౌన్సిలర్ అంబళ్ల కొండమ్మ సూచించారు. స్థానిక బీసీ కాలనీలోని బాలికలవసతి గృహంలో మంగళవారం 'రక్తహీనత–జంక్ ఫుడ్ ప్రభావం' అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపం వల్లే రక్తహీనత వస్తుందన్నారు. బాల్యదశ నుంచే మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. పండ్లు, కూరగాయులు, పప్పుతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని వివరించారు. జంక్ ఫుడ్స్ తినడం వల్ల జీర్ణకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రతిఒక్కరూ ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

'ముస్లిం పెద్దను హత్యచేసిన వారిని శిక్షించాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

విజయనగరం టౌన్: రాజమండ్రిలో మసీదుపై దాడిచేసి మౌజన్ (మతపెద్ద)ను హత్యచేసిన వారిని ప్రభుత్వం తక్షణమే శిక్షించాలని పట్టణంలోని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అంబటిసత్రం జంక్షన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ మూడు లాంతర్లు, కన్యకాపరమేశ్వరీకోవెల, వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్, గూడ్స్‌షెడ్ జంక్షన్ల మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. ముస్లిం ఆల్ జమాద్ కమిటీ నాయకుడు అస్లాం మాట్లాడుతూ రాజమండ్రిలో గత నెల 28న లాలా చెరువు వద్ద ఉన్న నూరానీ మసీద్‌పై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి మత పెద్దను చంపి మసీద్ లోపలి భాగాన్ని కాల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా కలెక్టరేట్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం ఆల్ జమాదీ నాయకులు హబీబ్, ఖాదర్‌భాషా, సబూర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ


వీల్‌చైర్ అందిస్తున్న కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బారావు

విజయనగరం అర్బన్: పట్టణంలోని కుసుమంచి ఫౌండేషన్ ఆత్మీయ సదస్సు మయూరి జంక్షన్ సంతోషిమాత ఆలయ సమీపాన మంగళవారం ఏర్పాటైంది. ఫౌండేషన్ ప్రతినిధులు పలువురు దివ్యాంగులకు వీల్‌చైర్స్, అనాథలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు మాట్లాడుతూ పేదలకు సాయపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ జానకిరామ్, ఫౌండేషన్ వ్యవస్థాకుడు కుసుమంది సుబ్బారావులను తోప్పీవాలా వాకర్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పప్పు విశ్వనాథం, ఎం.త్రినాథ్, జి ప్రకాశ్, ఆర్ఎస్ఎస్ మధుకర్‌జీ, రమేష్ జోషి, పి సంతోష్, బూసర్ల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకం


సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

విజయనగరం టౌన్: భారతదేశంలో స్త్రీ విద్యకు మారుపేరైన సావిత్రీబాయి పూలే సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మొయిద నారాయణరావు అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేకంగా ఒక పాఠశాల స్థాపించి బాలికా విద్యను ప్రోత్సహించిన ధీరవనిత సావిత్రీబాయి అని కొనియాడారు. నిరక్ష్యరాస్యులైన వయోజనులకు వీలైన సమయంలో అక్షరాలు నేర్పి విద్యావంతులు చేయాలని ఆయన సూచించారు. తద్వారా సమాజ రుగ్మతలను తొలగించి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం పూలే చరిత్రపై నిర్వహించిన వ్యక్తృత్వ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీ రామానాయుడు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బైకులిచ్చే తల్లిదండ్రులపై కేసులు


అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రాజు

విజయనగరంటౌన్: లైసెన్సులు లేకుండా విద్యార్థులకు బైకులిచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ రాజు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేశారు. ఎటువంటి పత్రాలు, లైసెన్సు లేకుండా బైకులు నడుపుతున్న విద్యార్థులను నిలిపివేశారు. చిన్న వయసులోనే ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుస్తున్నారని, అందుకు తల్లిదండ్రులే కారణమని ఆయన తెలిపారు.

'గ్రామీణులను ఆరోగ్యంపై చైతన్యపరచాలి'



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

విజయనగరం ఫోర్ట్: గ్రామీణులను ఆరోగ్య విషయంలో మరింత చైతన్యపరచాలని జెడ్పీచైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి అన్నారు. స్థానిక అంబేడ్కర్ కల్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని కోరారు. గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణపతిరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఐక్యతతో మెలగాలన్నారు. సంఘం అభివృద్ధికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అచ్చిరెడ్డి, జంగం జోషి, గద్దె చిరంజీవి, గోపి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE



■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

బంగారం కొనబడును.

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జ్సెస్. సంప్ర: 8790624566 [C-884000]

AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

XEROX

■ న్యూయర్ స్పెషల్ ఆఫర్: A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666. [V- 5439]

Wanted

■Govt(R)గల Apexసంస్థలో VZM, బొబ్బిలి కొత్తవలసలో ప్రారంభించిన బ్రాంచ్‌లలో పర్మినెంట్ జాబ్స్ స్త్రీ/పులు కావలెను. Q:10th ఆపైన P/F జీ: 6 వేలు to 17 వేలు+రూంఫ్రీ. 9573688012 [S - 614916]

■S.C, S.T, B.C, మైనార్టి నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6155]

■AP Govt(R) నూతనంగా ప్రారంభిస్తున్న సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI, డిగ్రీ P/F చదివిన యువకులు కావలెను. Age : 17 to 24 లోపు. నోఫీజు రూంఫ్రీ. 90104 89362 [R-980639]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ 10th to డిగ్రీ (P/F) చదివి జాబ్ లేదని నిరుత్సాహంతో వున్నవారికి క్రొత్తగా ప్రారంభించిన వైజాగ్‌లో మరొక ఆఫసులో జాబ్ చేయుటకు యువకులు కావలెను. ✆ 99638 93441 [B-882]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

చిన్న దోస సాగుకు అదను ఇదే

- ఏడాది పొడవునా సాగు చేసే అవకాశం
- ఎకరాకు 30 నుంచి 50 క్వింటాళ్ల దిగుబడి

విజయనగరం ఫోర్ట్:

చిన్న దోసకాయల సాగుకు అదను ఇదేనని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ కె.లక్ష్మణ్ తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో చిన్న దోస సాగు చేపడితే వేసవిలో పంట చేతికి వచ్చి, ఆశించిన స్థాయిలో ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. దోసలో 90 శాతం పైగా నీరే ఉంటుంది. బావులు, బోర్లు, ఇతర నీట సౌకర్యాలు ఉన్నచోట దోససాగు చేపడితే లాభాలు అర్జింవచ్చని పేర్కొన్నారు. ఈ చిన్నదోస ఎగుమతులకు అనువుగా ఉంటుంది. ఏడాది పొడవునా సాగు చేయొచ్చు. పంట కాలం కేవలం 65 నుంచి 75 రోజులు మాత్రమే. నాటిన 35 నుంచి 40 రోజుల్లోనే కాపుకు వస్తుంది. కాపు వచ్చిన దగ్గర నుంచి రోజూ కాయలు కోయాల్సి ఉంటుంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు సగటున 30 నుంచి 50 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వివరించారు.



సాగులో ఉన్న దోసపంట

నేలలు..

నీటి పారుదల వసతి కలిగిన సారవంతమైన ఇసుక, ఇసుక నేలలు, చదునుగా ఉండే ఎర్ర నేలలు దోస సాగుకు అనుకూలం. నీరు నిలిచే అవకాశం ఉన్న లోతట్టు భూములు, చౌడు నేలలు దీని సాగుకు పనికిరావు. దోస సాగు చేయాలనుకునే భూమిని 4 నుంచి 5 సార్లు మెత్తగా గుల్లబారేట్లు దున్నాలి. విత్తడానికి అనువైన స్థితిలోకి తీసుకురావాలి. క్రితం పంట తాలుకా చెత్తాచెదారాలు లేకుండా పూర్తిగా ఏరేసి నేలను బాగా చదును చేయాలి.

అనువైన రకాలు..

అన్ని హైబ్రిడ్ రకాలు వేసుకోవచ్చు. ఎకరాకు 8 నుంచి 10 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు వేసి భూమిని కలియదున్నాలి. ఆకిరిదుక్కిలో ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసుకుని సాళ్ల మధ్య నాలుగు అడుగుల దూరం ఉండేలా బోదెలు వేసుకోవాలి. విత్తనం నాటేందుకు ముందు బోదెల్లో ఎకరాకు 100 కిలోల డీఏపీ, 50 కిలోల పొటాష్, 40 కిలోల మెగ్నీషియం సల్ఫేట్ వేయాలి. ఆకిరి దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి 10 కిలోలు, 50 కిలోల వేప పిండిలో కలిపి పొలం అంతా కలియదున్నాలి. అలా చేస్తే మొక్కలకు కాయకుళ్లు తెగులు రాకుండా నివారించవచ్చు. విత్తనాల మధ్య 13 నుంచి 15 సెంటీమీటర్ల దూరం ఉండాలి.

నీటి పారుదల..

దోస సాగుకు నీరు తక్కువైనా, నీరు ఎక్కువైనా నష్టమే. డ్రిప్ పద్ధతిలో నీరు అందించడం చాలా అవసరం. అవకాశం లేదంటే నీటిని కేవలం కాలువల ద్వారా మాత్రమే ఇవ్వాలి. వాతావరణాన్ని బట్టి భూమిని బట్టి వారానికి 3 నుంచి 4 తడులు ఇవ్వాల్సి ఉంటుంది. వేసవిలో అయితే నీటిని ప్రతీ రోజు ఇవ్వాల్సి ఉంటుంది. దోస పంటలో 90 శాతానికి పైగా నీరే ఉంటుంది. కాయలు తెంపే సమయంలో పంట నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

ఊతాల ఏర్పాటు..

పంట నాటిన 15 నుంచి 20 రోజుల లోపు ఏడు అడుగుల పొడవు గల కర్రలను ప్రతీ 10 నుంచి 12 అడుగులకు ఒకటి చొప్పన బోరెల మీద నాటుకుని తీగలను పురికొసల సాయంతో ఊతం ఏర్పాటు చేసుకోవాలి. ఇలా ఊతం చేయడం వల్ల గాలి, వెలుతురు రావడమే, కాయలకు మట్టి అంటదు.

సస్యరక్షణ..

- చిన్న దోస ఎక్కువగా ఎగుమతి అవుతున్నందున పురుగుల మందులను మాత్రమే నిర్ణయించిన సమయంలో పిచికారీ చేయాలి. సాయంత్రం 4 గంటల తర్వాత వేస్తే మంచిది.
- రసం పీల్చే పురుగు నివారణకు డీసీస్ 1ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- కాయతొలుచు పురుగు నివారణకు లానెట్ 2 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- బూజు తెగులు నివారణకు రిడోమిల్ 2 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వేరుకుళ్ల, పండుకుళ్లు, తెగులు నివారణకు బావిస్టిన్ ఒక ఎంఎల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ముగిసిన సీనియర్ డీఎడ్ పరీక్షలు

నెల్లిమర్ల: సీనియర్ డీఎడ్ విద్యార్థుల వార్షిక పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. స్థానిక వేణుగోపాలపురం ప్రభుత్వ డీఎడ్ కళాశాలతో పాటు అన్ని ప్రయివేటు కళాశాలల సీనియర్ విద్యార్థులు గతేడాది సెప్టెంబర్‌లో రిలీవ్ అయిన సంగతి తెలిసిందే. వారికి గత నెల 25న వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. సప్లమెంటరీ విద్యార్థులకూ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాలల కన్వీనర్ కె.అప్పారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నెల్లిమర్లతో పాటు బొబ్బిలి, ఎస్‌కోట, విజయనగరం, పార్వతీపురం పట్టణాల్లోని 8 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయన్నారు.



పరీక్ష రాస్తున్న డీఎడ్ విద్యార్థులు

తగ్గిన మద్యం అమ్మకాలు

విజయనగరం రూరల్:

ఏటా జరిగే నూతన సంవత్సర వేడుకల్లో మందుబాబుల హడావుడి ఎక్కువగా కనిపించి వైన్ షాపుల వారి పెట్టేలు నిండేవి. కానీ ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా మద్యం అమ్మకాలు తగ్గిపోయాయి. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెడతామని వారం రోజుల ముందు నుంచి హెచ్చరికలు జారీ చేయడమే దీనికి కారణం. దీని వల్ల భారీగా మద్యం అమ్మకాలు తగ్గి ఎక్సైజ్ శాఖ ఆదాయానికి గండి పడింది. మద్యం అమ్మకాలకు ప్రభుత్వం గేట్లు తెరిచినా ఆశించిన ఆదాయం రాకపోవడం విశేషం. డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో అర్ధరాత్రి 1 గంట వరకు మద్యం అమ్మకాలు చేపట్టొచ్చని ఎక్సైజ్ కమిషనర్ డిసెంబర్ 30న ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ పోలీసుల హెచ్చరికల నేపథ్యంలో బాగా ఆదాయం తగ్గింది. గతేడాది డిసెంబర్ 31న ఒక్క రోజే రూ.5.80 కోట్ల అమ్మకాలు జరిగితే ఈ ఏడాది అదే రోజు రూ.2.67 కోట్లు, జనవరి 1న రూ. 2.1 కోట్లు అమ్మకాలు జరగడం విశేషం.

గోగు రైతుకు నష్టం



పొలాల్లో ఎండిపోతున్న గోగు పంట

సీతానగరం(పార్వతీపురం): సీతానగరం మండలానికి చెందిన గోగు రైతులు పెద్ద మొత్తంలో నష్ట పోయారు. వారు పండించిన గోగు పంటను ఊరేసేందుకు నీరు లేక పొలాల్లోనే వదిలేశారు. దీంతో నష్టం ఏర్పడినట్లు పేర్కొంటున్నారు. జానుమల్లువలస, గాదెలవలస, విబి.పేట, పిబి.పేట, దయానిధిపురం, రంగంపేట, ఎస్ఎస్.పురం గ్రామాల్లో రైతులు గోగు పంటను సాగు చేశారు. వాస్తవానికి నారకు కూడా మద్దతు ధర సరిగ్గా లేదు. ఈ పరిస్థితిలో నాలుగు నెలలు కష్టించి పని చేసిన పంట నీరు లేక పొలాల్లో ఉంచిసి అప్పులు పాలయ్యామని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఘరానా మోసం!



ఎనిమిది లక్షల రూపాయలిచ్చి గర్భ సంచి కొంటామంటూ విజయనగరం జిల్లాలో ఓ ముఠా మాయమాటలు చెప్పి ఏడుగురు మహిళలను బుట్టలో వేసుకున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. వారికి టెస్ట్‌లు చేయించాలంటూ ఒక్కొక్కరి నుంచి రూ. 50 వేల నుంచి రూ.లక్ష చొప్పున మొత్తంగా ఇప్పటి వరకూ సుమారు రూ.3 లక్షల వరకూ వసూలు చేసింది. ఆరు నెలలుగా సాగుతున్న ఈ వ్యవహారం మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే...

- గర్భసంచి కొంటామంటూ మోసగించిన ముఠా
- ఒక్కొక్కరికీ రూ.8 లక్షలు ఇస్తామంటూ బేరం
- వైద్య పరీక్షల పేరుతో రూ.3 లక్షల వరకూ వసూలు
- విషయం బయటకు పొక్కడంతో పరార్
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

విజయనగరం టౌన్: విశాఖ జిల్లా భీమునిపట్నం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ముఠాలోని జ్యోతి అనే ఓ మహిళ విజయనగరం పట్టణంలోని కమ్మ వీధి, బూడివీధి, బొంగువీధి తదితర ప్రాంతాల్లో గర్భ సంచి కొంటామంటూ మహిళలకు లేనిపోని ఆశలు కల్పించింది. గర్భ సంచి ఇస్తే రూ.8 లక్షల వరకూ ఇస్తామని నమ్మబలికింది. ఇలా ఆరు నెలలుగా మంతనాలు జరుపుతోంది. ఎట్టకేలకు వారిని ఒప్పించగలిగింది. మహిళలకు ప్రత్యేక టెస్టులు చేయించాలంటూ వారి నుంచే డబ్బులు రాబట్టింది. తాజాగా మంగళవారం యధావిధిగా ముఠా సభ్యులతో వచ్చి మహిళలతో మంతనాలు జరుపుతుండగా అనుమానం వచ్చిన బాధితులు నిలదీశారు. ఎప్పుడూ మాటలతోనే సరిపెడుతున్నారని, చికిత్స ఎప్పుడని, డబ్బులిచ్చేది ఎప్పుడని ప్రశ్నించడంతో ఘర్షణ తలెత్తింది. విషయం పోలీసులకు చేరడంతో ముఠా అక్కడి నుంచి మెల్లగా జారుకుంది. వారి వలలో పడిన దొడ్డి భూదేవి, రాజేశ్వరిలను టూటౌన్ పోలీసులు స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారించారు. తమతో పాటు రమ, సంతోషి, రాజీ, రూప, బుజ్జి అనే మహిళలు కూడా ముఠా చేతిలో మోసపోయామని వారు వెల్లడించారు. దీనిపై విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని టూటౌన్ ఎస్‌ఐ వి.అశోక్ కుమార్ తెలిపారు.

కష్టాలు తీరుతాయనుకున్నాం...

పేదరికంలో మగ్గిపోతున్న తమ బాధలు తీరుతాయనే ఆశతో మోసగత్తె మాటలను గుడ్డిగా నమ్మేశామని బాధితులు సాక్షికి వివరించారు. ఇద్దరేసి పిల్లలుండీ, ఆపరేషన్లు పూర్తయినప్పటికీ గర్భ సంచి వేరొకరికి పని చేస్తుందని నమ్మబలికి తమను మోసం చేసిందని వారు వాపోతున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు రూ.8 లక్షలకు ఇస్తామనడంతో అప్పులు తీరుతాయని, ఆడపిల్ల పెళ్లికి పనికొస్తాయనే ఆశతో అంగీకరించామన్నారు. తీరా తమ నుంచే టెస్టుల పేరుతో రూ.వేలకు వేలు వసూలు చేశారని వాపోయారు. టీబీ ఉందని అది బాగు చేయాలంటే మందులు వాడాలని ఏ జబ్బూ లేని తన దగ్గర రూ.50వేలు పైబడి వసూలు చేసిందని భూదేవి తెలిపింది. తనకు హెచ్ఐవీ, షుగర్ ఉన్నాయంటూ మందుల కోసం లక్ష రూపాయలు తినేసినట్టు రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. తర్వాత బయట చెక్ చేయిస్తే తనకు ఎటువంటి జబ్బూ లేదని తేలిందని, మోసపోయామని తెలిపింది.

స్థానికేతరులకు అంగన్‌వాడీపై ఫిర్యాదు

విజయనగరం ఫోర్ట్: బొండపల్లి మండలం జె.గుమడాం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త పోస్టును స్థానికేతరులకు ఇచ్చారని అదే గ్రామానికి చెందిన లెంక ఆదిలక్ష్మి ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గత నెలలో భర్తీ చేసిన అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు గుమడాం గ్రామానికి చెందిన నాతో పాటు మరో ఐదుగురు మహిళలు దరఖాస్తు చేసుకున్నామని మా ఆరుగురిని కాదని జె.గుమడాం మధుర గ్రామమైన యడ్లపాలేం గ్రామానికి చెందిన తాడ్డి ఆదిలక్ష్మి అనే మహిళకు ఉద్యోగం ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగం ఇచ్చారని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రైవేటు వ్యక్తితో పింఛన్ల పంపిణీ



తరువాత మరో పంచాయితీ కార్యదర్శితో పంపిణీ చేయిస్తున్న దృశ్యం



పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రైవేటు వ్యక్తి

బొబ్బిలి రూరల్: మంత్రి ఇలాకాలో పింఛన్ల పంపిణీలో ప్రైవేటు వ్యక్తుల హల్‌చల్ చర్చనీయాంశమైంది. పిరిడి గ్రామంలో ఓ ప్రైవేటు వ్యక్తి ద్వారా ప్రభుత్వ పింఛన్ల పంపిణీ మంగళవారం జరిగింది. పంచాయతీ కార్యదర్శి సెలవు పెట్టాడో లేదోగాని ఆయన అనుచరుడి ద్వారా పంపిణీ జరిగినట్టు తెలుస్తోంది. ఈ విషయమై వార్డు సభ్యుడు గర్భాపుజోజి పంచాయతీ కార్యదర్శి లేకుండా పింఛన్ల పంపిణీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. సమాచారం అందుకున్న సాక్షి విషయం రాబట్టే సరికి మధ్యాహ్నం పక్కనే ఉన్న కొండదేవుపల్లి పంచాయతీ కార్యదర్శి మధుతో పింఛన్లను పంపిణీ చేయించారు. ఈ విషయమై ఈఓపీఆర్‌డీ రాజును వివరణ కోరగా ముందు పంచాయతీ కార్యదర్శువెలరూ సెలవు పెట్టలేదని చెప్పారు. విషయం వివరించే సరికి పిరిడి కార్యదర్శి సెలవులో ఉన్నారని చెప్పడం విశేషం. పింఛన్ల పంపిణీ తనకు తెలియదని, ఎంపీడీఓ చూసుకుంటారని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి గేదెల అప్పన్నను వివరణ కోరగా తాను నాలుగు రోజులుగా విశాఖలో ఉన్నానని, అథెంటికేషన్ ప్రభుత్వ ఉద్యోగికే ఇస్తారని చెప్పారు. ఎంపీడీఓ ఆర్వీ పద్మజను వివరణ కోరగా అదెలా సాధ్యమంటూ...తనకు ఎవరూ ఈ విషయం చెప్పలేదని నివ్వెరపోయారు. కొండదేవుపల్లి కార్యదర్శికి బాధ్యతలు అప్పగించలేదని పేర్కొనడం విశేషం.

ఘనంగా పెదపోలమాంబ అమ్మవారి ఉత్సవం



ఆలయం నుంచి ఉత్సవానికి బయల్దేరిన అమ్మవారు ఘటాలు

మక్కువ: ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, భక్తులు ఆరాధ్య దైవం శంబర పోలమాంబ అమ్మవారు మేనత్తలైన శంబర పెదపోలమాంబ అమ్మవారు ఉత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. గత ఏడాది డిసెంబర్ 25న గ్రామ శివారులో ఉన్న పెద్దఅమ్మవారిని గ్రామంలోని ప్రధానాలయంలోకి తీసుకువచ్చిన విషయం భక్తులకు తెలిసిందే. తొమ్మిది రోజుల పాటు అమ్మవారు ఆలయంలో అమ్మవారు ఘటాలు పూజలందుకొని మంగళవారం సాయంత్రం అమ్మవారి ఘటాలను మేళతాళాల నడుమ, ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాత్రంతా గ్రామంలోని అన్ని పురవీధులలో అమ్మవారు ఘటాలను ఊరేగించారు. ముందుగా గ్రామానికి చెందిన గిరడవారి, నాయుడువారి(పూడి), కర్ణాలు (కుప్పిలి)వాళ్ల ఇళ్ల వద్ద తొలి పూజలు(ఉత్సవం) జరిపి అనంతరం మంగళవారం రాత్రి అమ్మవారు ఘటాలను ఊరేగించి తిరువీధి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఉదయం గ్రామంలోని ప్రధాన రహదారి వద్ద అమ్మవారికి ఉయ్యాలుకంబాలు నిర్వహించి, అమ్మవారు ఘటాల అనుపోత్సవం నిర్వహిస్తారు. అనంతరం చిన్న అమ్మవారైన (శంబరపోలమాంబ) అమ్మవారిని గ్రామంలోకి తీసుకువచ్చేందుకు చాటింపు వేస్తారు. ఈ నెల 8న శంబర పోలమాంబ అమ్మవారిని చదురుగుడిలోకి తీసుకువస్తారు. అప్పటి నుంచి అమ్మవారు ఆలయంలో కొలువై ఉండి భక్తులచే పూజలందుకుంటారు. ఈ నెల 22న తొళ్లేళ్ల ఉత్సవం, 23న సిరిమానోత్సవం, 24న అనుపోత్సవం నిర్వహిస్తారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ వసంతుల భాస్కరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఫీజు కట్టలేదని గెంటేశారు...

- ‘నోబుల్’ నిర్వాకంపై పోలీసులను ఆశ్రయించిన తల్లి



పిల్లలతో కలిసి ఎస్‌ఐకు ఫిర్యాదు చేస్తున్న తల్లి అరుణ

బొబ్బిలి: ఫీజులు కట్టలేదని చెప్పి స్థానిక నోబుల్ హైస్కూల్‌లో చదువుతున్న రెసిడెన్షియల్ విద్యార్థులను నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటేశారని ఓ మహిళ మంగళవారం ఎస్‌ఐ అమ్మినాయుడుకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలలో ఉంటారు కదానని ప్రశాంతంగా ఉంటే వారిని ఇలా రోడ్లపైకి తరిమేస్తారని ఊహించ లేదని వారికేమైనా అయితే తామేం కావాలని విద్యార్థుల తల్లి తీళ్ల అరుణ ఎస్‌ఐ ముందు వాపోయింది. మక్కువ మండలం చెముడు గ్రామానికి చెందిన ఆమె తమ కుమార్తెలు, బంధువుల కుమారుడ్ని ఇక్కడి నోబుల్ పాఠశాలలో రెసిడెన్షియల్ విద్య చదివిస్తున్నానని చెప్పింది. సక్రమంగానే ఫీజులు చెల్లిస్తున్నామని, తరచూ ఈ వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయింది. పాఠశాలలో 8, 6, 5 తరగతులు చదువుతున్న భావన, భార్గవి, చంద్రకిరణ్‌ల ఫీజులు చెల్లించలేదని మంగళవారం సాయంత్రం బయటకు గెంటేశారని, మా అమ్మతో మాట్లాడాలని చెప్పినా పట్టించుకోలేదని ఎస్‌ఐ వద్ద వాపోయింది. రోడ్లపై సంచులు పట్టుకుని తిరుగుతూ వారు ఓ ఏటీఎం సెక్యూరిటీ ఫోన్ నుంచి తనకు సమాచారం అందించడంతో వెంటనే కలవగలిగానని చెప్పింది. గతంలో కూడా ఓ సారి ఇలానే చేశారని వాపోయింది. వెంటనే తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరింది.

ఐటీడీఏలో పని చేసిన ఉద్యోగిపై విచారణ



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు వైద్యారోగ్యశాఖాధికారి రవికుమార్

పార్వతీపురం: పార్వతీపురం ఐటీడీఏలో గతంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓగా విధులు నిర్వహించిన వై.ముద్దుకృష్ణపై మంగళవారం ఐటీడీఏలో విచారణ జరిపారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించినట్టు జిల్లా అదనపు వైద్యాధికారి జె.రవికుమార్ తెలిపారు. గతంలో ముద్దుకృష్ణ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గా పని చేసినప్పుడు వాడిన వ్యక్తిగత రుణాలకు సంబంధించి వివిధ న్యాయస్థానాలు ఎటాచ్‌మెంట్స్ ఇచ్చాయి. ఇలా ఏడు న్యాయస్థానాల నుంచి అటాచ్‌మెంట్లు రావడంతో రికవరి చేయడానికి చూడగా ముద్దుకృష్ణ కనిపించకుండా పోయాడు. దీంతో ఐటీడీఏ డిక్రీ పొందిన వారికి చెల్లింపులు చేసేందుకు ప్రయత్నించింది. ఇందులో భాగంగా ఒక బ్యాంకుకు రూ.1.95లక్షలు చెల్లించింది. దీంతో మిగిలిన కోర్టులు తమకు ముందుగా న్యాయస్థానాలు చెల్లింపులు చేయాలని డిక్రి ఇచ్చినప్పటికి తమకు చెల్లింపులు చేయకుండా తమ కంటే వెనుక డిక్రీ పొందిన వారికి ఎలా చెల్లింపులు చేస్తారంటూ మిగిలిన బ్యాంకులు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణకు అదేశించింది. ఈ క్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జె.రవికుమార్ ఐటీడీఏ కార్యాలయంలోని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో మంగళవారం విచారణ జరిపి రికార్డులను పరిశీలించారు.

చాసో కథలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి...

విజయనగరం టౌన్: చాసో కథలు ఎన్నటికీ ప్రాధాన్యతను సంతరించుకుంటాయని చాసో స్ఫూర్తి ట్రస్ట్ నిర్వహకులు చాగంటి తులసి కొనియాడారు. గురజాడ స్వగృహంలో చాసో వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ చాసో కథలు రాసి 50 ఏళ్లు అవుతున్నప్పటికీ ప్రాధాన్యత తగ్గలేదన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల వాస్తవ జీవితాలను కథలలో ప్రతిష్ఠించారన్నారు. సాహితీ స్రవంతి నిర్వాహకులు చీకటి దివాకర్ మాట్లాడుతూ చాసో కథల్లో వర్ణాలుండవన్నారు. తక్కువ పదాలతో కథను తయారు చేయడం చాసో గొప్పతనం అని కొనియాడారు. రచయిత మంజరిశ్రీ , ప్రముఖ సంగీత విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాద్, శ్యామల, ఎన్‌కె.బాబు, చంద్రికారాణి తదితరులు పాల్గొన్నారు.




అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు అడుగ

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ

సమస్య

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు. – చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

"నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.


...దంపప్పను స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి




...లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

● ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

● మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

...సంతోషం!



...నాల బాధల్ని తెలుసు ... వస్తా ఉండాడని ...డలేను. కనీసం ఆ ... కానీ అన్న నన్ను తాకి ...గోగులు అడిగినాడు. ...అంటూ వాల్మీకిపురానికి ...వ్యక్తంచేశారు. ఆయన ... పక్కన నిలబడి జన ... ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో...కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని

పరిహారం ఇవ్వలేదన్నా



“అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..” అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

బదిలీ అధికారులకు ఘన సత్కారం



బదిలీ అధికారులను సత్కరిస్తున్న పీటీసీ ప్రిన్సిపల్ రాజశేఖామణి

విజయనగరం టౌన్: పీటీసీలో పనిచేసిన ఆర్ ఎస్ఐలు కె.మురళీమోహన్, గోపాలనాయుడు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసేవారని, వారిద్దరూ పదోన్నతిపై వెళ్లడం తృప్తినిచ్చిందని పీటీసీ ప్రిన్సిపల్ కె.రాజశేఖామణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయ ఆవరణలో పీటీసీ నుంచి ఆక్టోపస్‌కు మురళీమోహన్, ఇంటలిజెన్స్‌కు ఎన్.గోపాలనాయుడులు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరినీ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి హాజరైన పీటీసీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ శిక్షణార్థులకు శిక్షణ ఇవ్వడంలో ఇరువురూ ఎంతో ప్రతిభ చూపించారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.మెహర్‌బాబు, డీఎస్పీ ఎం.నర్సింహారావు, ఆర్ఐలు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

తూకంలో మోసంపై కేసు



పరిశీలిస్తున్న తూనికలు, కొలతల అధికారులు

విజయనగరంఅర్బన్: స్థానిక చేపల మార్కెట్లో తూకంలో మోసం జరుగుతుందని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.దయానందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రమణ అనే వ్యక్తి ఆ మార్కెట్లో కేజీ చేపలు కొనుగోలు చేసి వేరే చోటుకు వెళ్లి తూకం వేసి చూస్తే 600 గ్రాములు ఉన్నాయని, విషయాన్ని తూనికలు, కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు వచ్చి పరిశీలించి మోసం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పలు కేసులు వచ్చినప్పటికీ తూతూమాత్రంగా విచారణ సాగినట్లు తెలిపారు.

నేడు కేంద్రబృందం రాక

నెల్లిమర్ల: నెల్లిమర్లకు బుధవారం ఓడీఎఫ్ కేంద్ర బృందం విచ్చేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ టి.జయరామ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరుగుదొడ్ల నిర్మాణం-వినియోగం గురించి పరిశీలించేందుకు బృందం విచ్చేస్తుందని చెప్పారు. నగర పంచాయతీ పరిధిలోని స్కూల్స్‌లో మరుగుదొడ్ల వినియోగం, కాలనీల్లో సామాజిక టాయిలెట్ల నిర్వహణ అంశాలను పరిశీలించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారని పేర్కొన్నారు.

4న జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

విజయనగరం మున్సిపాలిటీ: ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో ఈ నెల 4న స్థానిక గురజాడ పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో 7 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని, వ్యాసరచన పోటీలు తెలుగులో మాత్రమే రాయాలని పేర్కొన్నారు.

సురేష్ స్కూల్లో కొనసాగుతున్న దర్యాప్తు

- కొనసాగుతున్న వైద్య సేవలు
- యాజమాన్యం తీరుపై మండిపడుతున్న ప్రజా సంఘాలు
- నిబంధనలు పాటించడం లేదు: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి



ప్రజాసంఘాల ధర్నాతో నిలిచిన ట్రాఫిక్



పిల్లలను పరీక్షిస్తున్న వైద్యులు

పార్వతీపురం:

పార్వతీపురం మండలం వెంకంపేట పంచాయతీ పరిధిలోని సురేష్ స్కూల్లో 200 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య వచ్చిన విషయం తెలిసిందే. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డీజే లైట్స్ ఏర్పాటు చేసిన కారణంగానే పిల్లల కళ్లల్లో మంటలు వచ్చి నీరు కారడం, కంటి దురదలు రావడం జరిగింది. దీనికి తోడు యాజమాన్యం వైద్యుల సలహాను పాటించకుండా సొంతంగా ఐడ్రాప్స్‌ను వేయడంతో పిల్లల బాధలు మరింత ఎక్కువయ్యాయి. విషయం బయటకు పొక్కడంతో పార్వతీపురం ఆర్‌డీఓ సుదర్శనదొర ముగ్గురు ప్రయివేటు వైద్యులను పిలిపించి విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించి మందులు ఇప్పించారు. ఇప్పుడిప్పుడే విద్యార్థులు కొలుకుంటున్నారు.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు..

విషయం తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస సమాచారం కూడా లేదని మండిపడుతున్నారు. దీంతో మంగళవారం కూడా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇంతలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఎం లాంటి సంఘాలు, పార్టీలు చేరుకుని స్కూల్ ముందు నిరసన తెలిపాయి. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. అక్కడకు చేరుకున్న సీఐ రాంబాబు యాజమాన్యాన్ని పిలిపించి ధర్నాను విరమింప జేశారు.

అధికారుల పరామర్శ..

విషయం బయటకు రావడంతో వివిధ శాఖల అధికారులు విద్యార్థులను పరామర్శించేందుకు స్కూల్ చేరుకున్నారు. తహసీల్దార్ అజురఫీజాన్, డీటీ రామచంద్రరావు, ఏఎస్‌డబ్ల్యూఓ పార్వతి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి అక్కడకు చేరుకుని స్కూల్ వసతులను, విద్యార్థులకు పెట్టే భోజనాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ నడుపుతున్నారని, మౌలిక వసతులు లేవని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హైమావతి తెలిపారు.

నిబంధనలకు విరుద్ధం..

ఇక్కడ పిల్లలకు కనీస సౌకర్యాలు లేవు. నిబంధనలు యాజమాన్యం పాటించడం లేదు. ఫీజుల వసూలులో ఉన్న శ్రద్ధ పిల్లలకు మౌలిక వసతుల కల్పనలో లేదు. సుమారు 500 మంది పిల్లలు ఉన్నారు. వారికి తగిన మరుగుదొడ్లు లేవు. మైదానం లేదు. హాస్టల్ రూముల్లో గాలి, వెలుతురు సరిగా ఉండడం లేదు. ఫ్యాన్లు విద్యార్థులు నిల్చుంటే తగిలేలా ఉన్నాయి. అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల భవనాలు నిర్మాణమే తప్పు. కానీ వాటిల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఇదంతా విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించడమే. ఒకే కాంపౌండ్‌లో బాలురు, బాలికల వసతి గృహాలు ఉన్నాయి. విద్యకు ఎంత ప్రాధాన్యం ఇవ్వాలో, మౌలిక వసతులు కల్పనకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ హైమావతి చెబుతున్నారు. భవనాలు నిర్మించి కనీసం వాటికి గ్రిల్స్‌ను కూడా ఏర్పాటు చేయలేదని, ఫైర్ ఎక్విప్‌మెంట్ కూడా లేదని తెలిపారు. మరుగుదొడ్లు సరిపడా లేవన్నారు. విద్యార్థులకు పెట్టే ఆహారం కూడా నాసిరకంగా ఉందని పిల్లలు చెబుతున్నారు. విటన్నింటిపై వివిధ శాఖాధికారులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ఎన్‌ఎంసీ బిల్లు అప్రజాస్వామికం



మాట్లాడుతున్న మృత్యుంజయరావు తదితరులు

విజయనగరం ఫోర్ట్:

ఎన్‌ఎంసీ (జాతీయ వైద్య కమిషన్) బిల్లు అప్రజాస్వామికమని ఐఎంఏ నూతన అధ్యక్షుడు డాక్టర్ మృత్యుంజయరావు తెలిపారు. స్థానిక ఐఎంఏ హాల్లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ ప్రైవేటు ఆస్పత్రులు అన్నింటిని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసేస్తున్నామని, అత్యవసర కేసులకు మినహాయింపు ఉంటుందని వివరించారు. ఆయుష్, అల్లోపతి వైద్యులకు బ్రిడ్జి కోర్సులతో అల్లోపతి సేవలు అందించేందుకు అవకాశం కల్పించడం దారుణమని వ్యాఖ్యానించారు. ప్రైవేటు వైద్య కళాశాలలు ఇష్టానుసారం వ్యవహరించేందుకు అవకాశం కల్పించడం, రాష్ట్రాలకు సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. వైద్య విద్యను సరైన పద్ధతిలో నియంత్రించడానికి యూనివర్సిటీలకు అవకాశమివ్వకపోవడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.జయచంద్రనాయుడు, డాక్టర్ వీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.త్రినాథ్‌రావు, డాక్టర్ మధుకర్, డాక్టర్ శివరాం, డాక్టర్ ఎస్.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా 201/1

- కుచ్ బెహర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం



వంశీకృష్ణ (96 పరుగులు)

విజయనగరం మున్సిపాలిటీ:

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సారథ్యంలో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో కుచ్ బెహర్ అండర్-19 క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ జిల్లా వేదికగా మంగళవారం ప్రారంభమైంది. డెంకాడ మండలం చింతలవలసలోని డాక్టర్ పీవీజీ.రాజు ఏసీఏ క్రికెట్ స్టేడియంలో టెస్ట్ మ్యాచ్ తరహాలో నాలుగు రోజులు పాటు జరిగే మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ - గుజరాత్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 55.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 201 పరుగులు చేసింది. వంశీకృష్ణ 96, కె.మహీపకుమార్ 26, బి.మునీష్‌వర్మ 27 పరుగులతో రాణించారు. గుజరాత్ బౌలర్ ఎస్.అశీష్ వికెట్ దక్కించుకున్నాడు. మ్యాచ్‌ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.వి.దేవవర్మ, నార్త్‌జోన్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి.సన్యాసిరాజు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వాసుదేవరాజు, స్టేడియం అడ్మినిస్ట్రేషన్ అధికారి జె.త్రినాథ్‌రెడ్డి పర్యవేక్షించారు.

మంచి కార్యక్రమాలకు ప్రాధాన్యత అవసరం

- ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోలగట్ల తదితరులు

విజయనగరం మున్సిపాలిటీ: డబ్బు సంపాదనే ధ్యేయం కాకుండా సమాజహిత కార్యక్రమాలకు అందరూ పాటుపడాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. మంగళవారం మండల యువజన విభాగం అధ్యక్షుడు భోగి రమణ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కోలగట్ల తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల యువజన విభాగం ఆధ్వర్యంలో పార్టీ పరంగా కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మిక తలంపుతో ఆకర్షణీయంగా క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర, మండల పార్టీ అధ్యక్షుడు ఆశపు వేణు, నడిపేన శ్రీనివాసరావు, బొట్టా భాస్కరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొద్దాన అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జీవి రంగారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మజ్జి త్రినాద్, పట్టణ రైతు విభాగం అధ్యక్షుడు రెడ్డి గురుమూర్తి, అధికార ప్రతినిధి మార్రోజు శ్రీనివాసరావు, సత్తిరాజు, కునుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికి నోడల్ అధికారుల నియామకం

విజయనగరం గంటస్తంభం: జన్మభూమి కార్యక్రమ పర్యవేక్షణకు ప్రభుత్వం నియోజకవర్గానికి ఒకరు, ఇద్దరేసి చొప్పున నోడల్ అధికారులను నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కురుపాం, పార్వతీపురానికి నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈఓను, సాలూరు, బొబ్బిలికి నేషనల్ గ్రీన్‌క్రాఫ్స్ సంచాలకుడు బీవీ.కృష్ణమూర్తిని, చీపురుపల్లి, గజపతినగరానికి మేకలు, గొర్రెల అభివృద్ధి సంస్థ ఎండీ శ్రీనివాసరావును, నెల్లిమర్ల, విజయనగరానికి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ ఎండీ ఎం.వెంకటేశ్వర్లును, ఎస్.కోట నియోజకవర్గానికి పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకుడు వీఎస్.భార్గవ్‌ను నియమించింది. కార్యక్రమం సాఫీగా జరిగేట్లు నోడల్ అధికారులు బాధ్యత వహించాలని సూచించింది. రోజూ గ్రామసభలను సందర్శిస్తూ కార్యక్రమం పూర్తయిన వెంటనే నిర్దేశిత ఫార్మెట్‌లో నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.

ఆహారం విషతుల్యం..!



కాలీఫ్లవర్ పంటకు పురుగు మందు పిచికారీ చేస్తున్న రైతు

పంటలను నాశనం చేసే చీడపీడలను నివారించే పురుగు మందుల వినియోగం హద్దుమీరింది. మోతాదుశాతం తెలిపే అధికారులు లేక రైతులు తమకు తోచినట్టుగా పురుగు మందులను పంటలపై పిచికారీ చేస్తున్నారు. దిగుబడుల సాధనకు తాపత్రయపడుతున్నారు. ఈ పరిస్థితి ప్రస్తుతం మానవుల ఆరోగ్యాన్ని ప్రమాదపుటంచులకు చేర్చుతోంది. కూరగాయల పంటలు, తోటల సాగు విస్తీర్ణం పెరిగే స్థాయిలోనే పురుగు మందుల వినియోగం కూడా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

- పంటల సాగులో పెరుగుతున్న పురుగుమందుల వాడకం
- కూరగాయల్లో క్రిమిసంహారక మందుల అవశేషాలు
- మోతాదు తెలిపే అధికారుల కొరత
- అనారోగ్యపు అంచున ఆహార ఉత్పత్తులు



తెగులు సోకిన చిక్కుడు పంట

రామభద్రపురం: పంటలు కలిసి రావాలంటే వాతావరణం అనుకూలించాలి. చీడపీడలు ఆశించకుడదు. దీనికోసం ప్రకృతి వ్యవసాయమే మేలు. కషాయాలు వినియోగిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుంది. అయితే.. జిల్లాలో ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. పురుగు మందుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కూరగాయల పంటలు, పండ్ల తోటలను ఆశించే చీడపీడలు, పురుగుల నివారణకు రైతులు తమకు తోచినట్టుగా పురుగుమందులు పిచికారీ చేస్తున్నట్టు సంబంధిత శాఖ అధికారులే చెబుతున్నారు. మోతాదును తెలిపే అధికారుల కొరత కూడా దీనికి కారణం. పంటల్లో పూత ఎక్కువగా వస్తుందని, అధిక దిగుబడులు వస్తాయని ప్రైవేటు డీలర్లు సూచించే మందులను రైతులు విరివిగా పిచికారీ చేస్తున్నారు. దీంతో పంటలు విషతుల్యమవుతున్నాయి. సహజ రుచిని కోల్పోతున్నాయి. ప్రతి పంటలోనూ పురుగుమందుల అవశేషాలు వెలుగుచూస్తుండడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

విస్తీర్ణం పెరుగుతున్నా...

గత ఏడాది 87,977 హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగు కాగా, ఈ ఏడాది 95 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగవుతున్నట్టు ఉద్యానశాఖాధికారుల రికార్డులు చెబుతున్నాయి. ఇది శుభపరిణామమే అయినా.. టమాటా, కాలీఫ్లవర్, బెండ, వంగ, చిక్కుడు వంటి కూరగాయల పంటలు, మామిడి, బొప్పాయి, జామ, అరటి, దానిమ్మ వంటి ఉద్యానవన పంటల్లో పురుగుమందుల వినియోగం పెరిగింది. దీంతో ఆ పంటలు విషతుల్యంగా మారి మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు మీద పురుగు మందుల అవశేషాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురుగు మందులు అధిక మోతాదులో వాడిన పంట ఉత్పత్తులను తింటే కలిగే దుష్పరిణామాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అయితే జిల్లాలో రైతులు ఉద్యానపంటల సాగుకు సరైన సమయంలో సాంకేతిక సలహాలు ఇవ్వడానికి, అవగాహన కల్పించేందుకు తగినంత సిబ్బంది లేకపోవడంతో రైతులు అధికమోతాదులో పురుగుమందులు వినియోగిస్తున్నారన్న వాదన వినిపిస్తోంది.

జిల్లాలో పంటల సాగు(హెక్టార్లలో) ఇలా..

పంటల రకాలు	2015–16	2016–17
పండ్ల తోటలు	57,340	57,430
కూరగాయల పంటలు	2,888	3103
పండ్ల తోటలు	23,392	25,706

ఎకరాకు రూ.15వేలు ఖర్చు...

పొట్టి చిక్కుడు, కాలీఫ్లవర్ వంటి పంటలకు వారానికి రెండు సార్లు పిచికారీ చేయగా పంటలు చివరి దశకు చేరేసరికి ఎకరాకు రూ.15 వేలు పురుగు మందులు వినియోగిస్తున్నారు. దీనివల్ల పంటల నష్టంతో పాటు భూమి నిస్సారంగా మారుతోంది.

అధికారుల కొరత...

జిల్లాలో 34 మండలాలు ఉన్నాయి. ఒక్కో మండలంలో 15 వేల మంది రైతులు ఉద్యానవన పంటలు సాగు చేస్తున్నారు. ఏడాదికేడాది పెరుగుతున్న ఉద్యాన సాగును బట్టి మండలానికి ఒక ఉద్యానవన శాఖాధికారిని నియమించాలి. అయితే, ప్రస్తుతం మూడు నుంచి నాలుగు, ఐదు మండలాలకు ఒక అధికారి చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. దీంతో రైతులకు ఏమందు ఎంత మోతాదులో పిచికారీ చేయాలో అవగాహన కల్పించే వారు కరువయ్యారు. 99 శాతం మంది రైతులు ప్రైవేట్ డీలర్ల సూచనలమీదే ఆధారపడుతున్నారు. ఏటా జిల్లా రైతులు రూ.300 నుంచి రూ.400 కోట్లు పురుగుమందులకు ఖర్చుచేస్తున్నట్టు సమాచారం.

అవగాహన కల్పించే వారు లేకనే...

ఫలానా పంటకు ఫలానా మందు.. ఎంత మోతాదులో పిచికారీ చేయాలో చెప్పేవారే లేరు. ప్రైవేటు డీలర్లు, తోటి రైతులు చెప్పినట్టుగా పిచికారీ చేస్తున్నాం. కొన్నిసార్లు తెగుళ్లు, పురుగుమందులు నివారణ కావడం లేదు. పెట్టుబడి తడిసిమోపెడవుతోంది. నష్టాలు చవిచూస్తున్నాం.

– పూడి సత్యం, కూరగాయల రైతు, రామభద్రపురం

ఒత్తిడి ఎక్కువవుతోంది...



నేను 9 మండలాలతో పాటు బొబ్బిలి ఫాం బాధ్యతలు చూస్తున్నాను. దీనివల్ల రైతులకు అందుబాటులో లేకపోతున్నాను. అయినా సరే, రెండు మూడు రోజులకు ఒకసారి పంటలను పరిశీలించి రైతులకు పంటల సాగుపై సలహాలు, సూచనలు ఇస్తున్నా.

– ఎస్.వెంకటరత్నం, ఉద్యానవన శాఖాధికారి, రామభద్రపురం

అధికారుల కొరత వాస్తవమే..



జిల్లాకు 12 పోస్టులు నియమించాల్సి ఉండగా 8 మందిని మాత్రమే నియమించాం. దీనివల్ల రైతులు ఉద్యాన పంటలకు విచ్చలవిడిగా మందులను పిచికారీ చేస్తున్నారు. వాటిని తిన్న ప్రజలకు అనారోగ్యం కలిగే అవకాశం ఉంది. కలెక్టర్, కమిషనర్ దృష్టిలో పెట్టాం. ఎంత మంది అధికారులు ఉండాలి అన్నది నివేదికలు సమర్పించాం.

– లక్ష్మీనారాయణ, ఉద్యానశాఖ డీడీ, విజయనగరం

పోలవరం సాధనకు మహాపాదయాత్ర

- డీసీసీ అధ్యక్షుడు ఆదిరాజు



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

విజయనగరం ఫోర్ట్: పోలవరం సాధనకోసం ఈ నెల 7,8,9 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర చేపట్టను న్నట్టు డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు తెలిపారు. ఈ మేరకు పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను డీసీసీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న పోలవరంలో సామూహిక సత్యగ్రహం చేపడతామన్నారు. 2018–19 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మించాలని, రాష్ట్రానికి భారం లేకుండా కేంద్రమే పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచేయాలన్నారు. నిర్వాసితులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో భానుమూర్తి, నమిత, శ్రీనివాస్‌రావు, ఖరీం, సూరి అప్పారావు పాల్గొన్నారు.

'గజల్' కలకలం

విజయనగరం టౌన్: ప్రముఖ గజల్‌గాయకుడు శ్రీనివాస్ అరెస్టు వార్త జిల్లాను కుదిపేసింది. కేశిరాజు శ్రీనివాస్ పేరుగల ఓ లైబ్రేరియన్ గజల్ శ్రీనివాస్‌గా మారింది విజయనగరంలోనే. ఈయన కోరుకొండ సైనిక్ స్కూల్లో లైబ్రేరియన్‌గా నాలుగేళ్ల పనిచేశారు. ఎప్పుడు జిల్లాకు వచ్చినా, ఏ కార్యక్రమంలో పాల్గొన్నా, తనకు ఇక్కడే గజల్ శ్రీనివాస్‌గా నామకరణం జరిగిందని చెబుతూ వచ్చిన శ్రీనివాస్ అనతికాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో లైంగిక వేధింపుల కేసులో ఆయన అరెస్టు కావడంతో ఆయన అభిమానులు ఉలిక్కి పడ్డారు. 1966లో శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో పుట్టిన శ్రీనివాస్ అంచెలంచెలుగా గజల్ గాయకుడిగా ఎదిగారు. 125 బాషల్లో పాడి రెండుప్రపంచ గిన్నిస్ రికార్డులు సాధించారు. సుమారు ఆరువేలకు పైగా కచేరీలు నిర్వహించారు. సంగీత కార్యక్రమాలతో పాటు తన పేరుపై చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి సంఘసేవలందించారు. అటువంటి వ్యక్తి తనవద్ద పనిచేస్తున్న ఓ మహిళను లైంగికంగా వేధించడంతో ఆమె పోలీసులకు ఆధారాలతో అందివ్వడం, పోలీసులు అరెస్టు చేయడం పెద్ద ఎత్తున జిల్లా సంగీతాభిమానుల్లో కలకలం సృష్టించింది.

జన్మభూమిపై విశ్వాసం ఉంచండి

- ఉగాది నాటికి కొత్త పింఛన్ల మంజూరు
- మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణ రంగారావు



జన్మభూమిలో మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

విజయనగరం మున్సిపాలిటీ:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి– మా ఊరు' కార్యక్రమంపై ప్రజలు విశ్వాసంతో పాల్గొనాలని రాష్ట్ర గనులు భూగర్భ శాఖమంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణ రంగారావు కోరారు. విజయనగరం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు ధర్మపురిలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు.

ఉగాది నాటికి నియోజకవర్గానికి 2వేలు చొప్పున పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు వారానికోసారి మాంసాహార భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 11న ప్రభుత్వ పథకాలను పంపిణీ చేసేందుకు రుణమేళా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాకు కొత్తగా 5000 రేషన్‌కార్డులు మంజూరు కాగా.. అందులో 3వేల కార్డులు ముద్రణ అయిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, స్థానిక కౌన్సిలర్ గేదెల ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, అసిస్టెంట్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో కొండరాజు కులం ఎక్కడిది?

- జాబితాలో లేని కులాన్ని ఎలా గుర్తిస్తారు?
- మాజీ ఎమ్మెల్యేకు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం జారీచేసిన వారిపై న్యాయపోరాటం చేస్తాం
- ఉత్తరాంధ్ర గిరిజన ఉద్యోగుల సంఘం న్యాయ సలహాదారుడు రేగు, రిపబ్లికన్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప



మాట్లాడుతున్న న్యాయవాది రేగు, గొంప తదితరులు

సాలూరు: మాజీ ఎమ్మెల్యే ఆర్‌పీ భంజ్‌దేవ్‌కు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం జారీచేసిన వారిపై న్యాయపోరాటం చేస్తామని ఉత్తరాంధ్ర గిరిజన ఉద్యోగుల సంఘం న్యాయసలహాదారుడు రేగు మహేశ్వరరావు, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు, మన్యసీమ సాధనసమితి రాష్ట్ర కన్వీనర్ మాలువ సింహాచలం స్పష్టం చేశారు. స్థానిక విలేకరులతో వారు మంగళవారం మాట్లాడుతూ భంజ్‌దేవ్ కులం ఎస్టీ కాదని డీఎల్ఎస్‌సీలోని ఐఏఎస్, ఐపీఎస్, నలుగురు జిల్లాస్థాయి అధికారులు గత ఏడాది జనవరిలో నిర్ధారించారన్నారు. ప్రస్తుత కలక్టర్ వివేక్‌యాదవ్ పూర్తిస్థాయిలో విచారణ జరపకుండానే తాము కొండరాజులమని భంజ్‌దేవ్ చెప్పుకుంటున్నా, ఎస్టీగా ధ్రువీకరిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం గిరిజనుల్లో ఉన్న 33 ఉపకులాల జాబితాలో కొండరాజు కులం లేకపోయినా భంజ్‌దేవ్‌కు ఎస్టీకులంగా నిర్ధారించడం రాజ్యాంగ విరుద్ధమేనన్నారు. ఈ విషయమై రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు గిరిజనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తే, ఆయన సమగ్ర విచారణ జరపకుండా కలెక్టర్‌తో పాటు అప్పటి పార్వతీపురం ఆర్డీ శ్వేతామహంతి భంజ్‌దేవ్‌ను ఎస్టీగా నిర్ధారించారని తెలియజేయడం దారుణమన్నారు. శ్వేతామహంతిపై ఇప్పటికే ఫిర్యాదు చేశామని, విచారణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ ఒత్తిడికి తలొగ్గిన అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా, అసలైన గిరిజనులకు అన్యాయం చేస్తూ ఆదేశాలు జారీచేశారన్నారు. కలెక్టర్‌తో పాటు శ్వేతామహంతి, గిరిజన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియాతోపాటు భంజ్‌దేవ్‌పై న్యాయపోరాటం చేస్తామన్నారు. గిరిజనులకు ద్రోహం చేసేవారిని వదిలేది లేదని హెచ్చరించారు.

రామస్తుతి అలంకరణలో ఆంజనేయస్వామి



విజయనగరం టౌన్: స్థానిక సిటీబస్టాండ్ వద్ద ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని ధనుర్మాసం మూడో మంగళవారం పురస్కరించుకుని శ్రీరామస్తుతి హనుమంతునిగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు వీకే గాయత్రీశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజాము నుంచి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తరించారు.

విద్యార్థులకు వివిధ పోటీలు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

విజయనగరంఅర్బన్: పట్టణంలోని వీటీ అగ్రహారం ఉన్నత పాఠశాలలో మంగళవారం 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 'సంక్షేమం–సంతృప్తి' అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, పథకాలను అధికారులు వివరించారు. అనంతరం విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రామకృష్ణ

విజయనగరం టౌన్: పేదలను ఆదుకోవాలని వైమానిక దళ వెటరన్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు బొడ్డేపల్లి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేకువజామున పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, గూడ్స్‌షెడ్ జంక్షన్, కన్యకపరమేశ్వరీ ఆలయం, మూడులాంతర్లు తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన కటిక నేలపై నిద్రిస్తున్న అనాథలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మురళీధరరావు, మధుసూధనరావు, రమేష్ శివరామ్, అనిల్, వెంకటరమణారావు, విజయకృష్ణ, జోగారావు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు'

విజయనగరం రూరల్: మండలంలోని రాకోడు, పినవేమలి గ్రామాల్లో బుధవారం జన్మభూమి–మాఊరు కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి తెలిపారు. గత జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాల మంజూరుకోసం దరఖాస్తు చేసుకున్న వారికి వాటిని అందిస్తామని తెలిపారు. అలాగే కొత్తవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గిరిజన విద్యార్థులకు మెరుగైన వసతులు

● మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు



వసతిగృహంలో విద్యార్థులతోమాట్లాడుతున్న మంత్రి సుజయ్

విజయనగరం పూల్‌బాగ్: పట్టణంలోని గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని రాష్ట్ర గనుల శాఖ మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణ రంగారావు హామీ ఇచ్చారు. మంత్రి సుజయ్ కృష్ణ, జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు తదితరులు పట్టణంలోని పద్మావతినగర్‌లో ఉన్న గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహాన్ని మంగళవారం సందర్శించారు. వసతిగృహంలోని విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరాతీశారు. విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. 245 మంది విద్యార్థులకు చాలా తక్కువ సంఖ్యలో మరుగుదొడ్లు ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటి నాణ్యతలను కూడా పరిశీలించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాని, ప్రభుత్వ ఆధ్వర్యంలో గాని మరో 10 మరుగుదొడ్లను తక్షణమే నిర్మించే ప్రయత్నం చేస్తామని మంత్రి, అధికారులు తెలిపారు. వంటగదిని కూడా పరిశీలించి విద్యార్థులను అడిగి మెనూ అమలు తీరును తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్షణం ప్రహరీ నిర్మించాలని, లైబ్రరీ, సైకిల్ స్టాండు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు. భోజనానికి సరఫరా చేసే బియ్యం బాగుండటంలేదని, వెంటనే మార్చాలని విద్యార్థులు కోరగా మంచిబియ్యం సరఫరాకు చర్యలు చేపడతామన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు సరఫరా చేస్తామని తెలిపారు.

చిన్నారులకు పౌష్టికాహారం సరఫరా



హెచ్ఐవీ బాధిత చిన్నారుల కోసం సిద్ధం చేసిన పౌష్టికాహారం

విజయనగరం టౌన్: హెచ్ఐవీ బాధిత చిన్నారులకు ది గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. స్థానిక విజయానెట్‌వర్క్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు మంగిపూడి రాధిక మాట్లాడుతూ జిల్లాలో వివిధ గ్రామాల్లో ఉన్న హెచ్ఐవీ బాధిత పేద కుటుంబాల్లోని 50 మంది చిన్నారులను ఎంపిక చేసి, ప్రతినెలా పెసలు, శనగలు, రాగిపిండి, బెల్లం, వేరుశనగ, తదితర పౌష్టికాహార దినుసులను విజయనెట్‌వర్క్ సహకారంతో సరఫరా చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు మంగిపూడి రాధిక, కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, సహకార్యదర్శి మంజుల, రవి, లత, సుధ, రమ, సునీత, రామకృష్ణ, సీతారాం, ప్రసాద్, రామారావు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి- మా ఊరు'

● జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

విజయనగరం రూరల్: గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి– మావూరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి అన్నారు. మండలంలోని కొండకరకాం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జన్మభూమి– మావూరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్నవారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సైలాడ త్రినాథరావు, సర్పంచ్ గౌరీ సూరప్పలనాయుడు, ఎమ్పీటీసీ రాంబార్కి లక్ష్మి, ఎమ్పీడీవో ఎం.శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



కొండకరకాంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

నారాయణపురంలో...

మూడేళ్లుగా అర్హులకు పింఛన్లు మంజూరు కావడంలేదని నారాయణపురం సర్పంచ్ మజ్జి జయ, భర్త సత్యంలు ఎమ్మెల్యే మీసాల గీత, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరించని సభలెందుకంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి, ఎమ్పీటీసీ పడాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



స్వామివారి ఊంజల్‌సేవ

భక్తిశ్రద్ధలతో ఊంజల్‌సేవ

విజయనగరం రూరల్: మండలంలోని శ్రీక్షేత్రమ్‌లో మంగళవారం సాయంత్రం ఊంజల్‌సేవను ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనర్సింహచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాబాలాజీ దంపతులు, అయ్యన్నపేట, దుప్పాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సాయికృష్ణా వాకర్స్ క్లబ్ కార్యవర్గం ఎంపిక

విజయనగరం టౌన్: సాయికృష్ణా వాకర్స్ క్లబ్ కార్యవర్గాన్ని మంగళవారం ఎంపిక చేశారు. క్లబ్ అధ్యక్షుడిగా త్యాడ రామకృష్ణారావు ఎన్నికయ్యారని క్లబ్ గౌరవాధ్యక్షుడు ఏఎస్ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కార్యదర్శిగా సీహెచ్ సత్యనారాయణ, కోశాధికారిగా ఆర్‌సీహెచ్ అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడిగా కె సత్యనారాయణ, సహాయకార్యదర్శిగా జి నారాయణప్పడు, గౌరవ సలహాదారులుగా పిన్నింటి సూర్యనారాయణ, జాళీ వాకర్‌గా నలమహారాజు ఎంపికయ్యారు.

ఆటోకార్మికుల దీక్షలు వాయిదా

విజయనగరం టౌన్: ఆర్టీసీ స్క్వాడ్ వేధింపులకు నిరసనగా ఆటో కార్మికులు చేపట్టదలసిన నిరసన దీక్షలు ఈ నెల 20 నాటికి వాయిదా పడ్డాయి. ఈ మేరకు విజయదుర్గా ఆటోవర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అప్పలరాజురెడ్డి, రెడ్డినారాయణరావు లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను నిరసిస్తూ ఈనెల 1 నుంచి దీక్షలు చేపట్టాలని తొలుత భావించామని పేర్కొన్నారు. అనివార్య కారణాలవల్ల వాయిదే వేశామని ఆయన తెలిపారు.

సీతారాముల కల్యాణం నేడు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో బుధవారం ఉదయం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ ట్రస్టీ నారాయణం శ్రీనివాస్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు


సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే
ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)
$\angle BQP = \angle BDC = 90^\circ$
కో.కో. నియమం ప్రకారం
$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.
అప్పుడు
$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా
$\Delta PQD \sim \Delta ABD$
అని చూపొచ్చు. అప్పుడు
$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)
1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$
$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$
$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$
$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.




5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'




లంబకోణ త్రిభుజం ΔABCలో
$\angle B = 90^0$ అయితే..
$(AC)^2 = (AB)^2+(BC)^2$

మాదిరి ప్రశ్నలు


1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..
దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.
నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.
పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం
AC = x మీ. అనుకుంటే..
పటం నుంచి AE = 24 మీ.,
CE = CD–DE =12 – 5 = 7 మీ.
లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం
$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$
$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$
∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.


2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.





జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి
$(AQ)^2=(AC)^2 + (QC)^2$,
$(BP)^2 = (BC)^2 + (CP)^2$
$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2]$
$+ [(BC)^2+ (CP)^2] =$
$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$
$= AB^2 + PQ^2$
($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$,
$PQ^2= PC^2+ QC^2$)

3.




పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..
$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$
రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి
$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$
$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$
$\Rightarrow 576+100 = 4(AB)^2$
$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$
∴ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)




AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి. 13 సెం.మీ. పొడవున్న భుజానికి




గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.
ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు
$=\frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$
ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు
$=\frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$
$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$
= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



డీఎస్సీ ఇంగ్లిష్ ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3)
Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.


Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





అంతర కళాశాలల పోటీల్లో మిమ్స్ ప్రతిభ




క్రీడల్లో సత్తా చాటిన మిమ్స్ విద్యార్థులు

☛ హోమియోపతి విద్యార్థులకు ఓవరాల్ చాంపియన్‌షిప్

నెల్లిమర్ల: నెల్లిమర్ల మహారాజా హోమియో కళాశాల విద్యార్థులు అంతర కళాశాలల క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తాజాగా కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన అంతర కళాశాలల క్రీడాపోటీల్లో హోమియో కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. మహిళల విభాగంలో వాలీబాల్, త్రోబాల్ ప్రథమ, బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. పురుషుల విభాగంలో క్రికెట్‌లో ద్వితీయ స్థానం, అథ్లెటిక్స్ లాంగ్‌జంప్‌లో ప్రియాంక ప్రథమ స్థానం, డిస్కస్‌త్రోలో యశస్వి ద్వితీయ స్థానం, పురుషుల డిస్కస్‌త్రోలో లోకేష్, లాంగ్‌జంప్‌లో రవితేజ పతకాలు సాధించారు. ఫిజియోథెరపీ కళాశాలకు చెందిన మహిళలు, పురుషులు టేబుల్ టెన్నిస్‌లో ద్వితీయస్థానంలో నిలిచారు. షాట్‌పుట్‌లో సాహిత్య ప్రథమ స్థానం సాధించారు. దీంతో క్రీడాపోటీల నిర్వాహకులు మిమ్స్‌ను ఓవరాల్ చాంపియన్‌గా ప్రకటించినట్టు మిమ్స్ పీడీ కళావెంకటరావు తెలిపారు. వీరిని మిమ్స్‌ఛైర్మన్ అల్లూరి మూర్తిరాజు, యాజమాన్య ప్రతినిధులు అల్లూరి సత్యనారాయణరాజు, డాక్టర్ ప్రవీణ్‌వర్మ, దిలీప్‌వర్మ, సుదర్శన్ బాబు, ప్రిన్సిపాల్ లక్ష్మీకుమార్, హోమియో డైరెక్టర్ డాక్టర్ నర్సింహారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ తదితరులు అభినందించారు.

పైడితల్లికి జాంగ్రీలతో నివేదన


జాంగ్రీల అలంకరణలో పైడితల్లి అమ్మవారు

విజయనగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారికి మంగళవారం వేకువ జాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు జరిగాయి. ప్రధానార్చకుడు దూసి కృష్ణమూర్తి, మూలా పాపారావు, రమణ, బంటుపల్లి వెంకటరావు, ధనుంజయ్, రవిప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడులాంతర్ల వద్ద ఉన్న చదురుగుడి, రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వనంగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చదురుగుడిలో అమ్మవారిని పూలతో అలంకరించి జాంగ్రీలను నివేదించారు. మహిళలు అమ్మవారిని దర్శించి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ సూపర్‌వైజర్ ఎం.అప్పలనాయుడు పర్యవేక్షించారు.

ఆంజనేయ స్వామికి గారెల అలంకరణ


గారెల అలంకరణలో పంచముఖ హనుమాన్

విజయనగరం టౌన్: కొత్త అగ్రహారంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో మంగళవారం స్వామివారిని అప్పాలు, గారెలతో అలంకరించా రు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మూడో మంగళవారం స్వామివారికి అత్యంత ప్రీతికరమైన గా రెలతో అలంకరించారు. ఆలయ ప్రధానార్చకుడు ఏడిద మల్లేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పంచహారతులు, పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధి జీఎస్ గుప్తా, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కొండబాబు, విజయరామయ్య, గుప్తా, బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ హనుమంతు శంకరరావు, ఈశ్వరి దంపతులు పాల్గొన్నారు.

పనితీరుతో ప్రత్యేక ముద్ర

• బదిలీ ఏఎస్పీ అమిత్‌కు కలెక్టర్ ప్రశంస



అమిత్ బర్దర్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజు తదితరులు

విజయనగరం టౌన్: పాడేరుకు బదిలీ అయిన ఏఎస్పీ అమిత్ బర్దర్ స్వల్పకాలం పనిచేసినప్పటికీ చక్కని పనితీరుతో ప్రత్యేక ముద్ర వేశారని కలెక్టర్ వివేక్ యాదవ్ ప్రశంసించారు. ఏఎస్పీ అమిత్ బర్దర్‌ను సోమవారం ఎస్పీ నివాసంలో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ పాడేరు ఏఎస్పీగా మరింత సమర్థవంతంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీ, ఉద్యోగ విరమణ సాధారణమైనప్పటికీ పనిచేసే ప్రతిచోటా విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి, లక్ష్యాలను సాధించే దిశగా వ్యక్తిత్వాన్ని మార్చుకోవాలన్నారు. ఎస్పీ జి.పాలరాజు మాట్లాడుతూ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంలో అమిత్ బర్దర్ సమర్థవంతంగా వ్యవహరించారన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, క్రీడా పోటీలను నిర్వహించి పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పారన్నారు. పార్వతీపురం ఐటీడీఏ పీఓ లక్ష్మీశా మాట్లాడుతూ పోలీసులు గిరిజన ప్రాంతాల్లో చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తాను ఏదైనా గిరిజన పాఠశాలకు వెళ్లినప్పుడు భవిష్యత్తులో ఏమౌతావని విద్యార్థులను ప్రశ్నిస్తే, పోలీస్ అవుతాననడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ, పార్వతీపురం ఏఎస్పీ దీపికా పాటిల్, పలువురు డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.



Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

● ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

● మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

